నేటి దినపత్రిక
# సూర్య
www.surya.com
మంగళవారం
16 జులై
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్

## ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపడుతున్నాం




**జిల్లాలో విజయవంతంగా జలశక్తి అభియాన్...**

**ఈఏడాది 60 కోట్ల 58 లక్షల వ్యయంతో 4,804 పనుల పురోగతి...**

**2023 లో రికార్డ్ స్థాయిలో పనులు చేశాం...: కలెక్టర్ డా. జి. సృజన**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** నీటి సంరక్షణ, నీటి పారుదల సామర్థ్యాని ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లాలో చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా కార్యక్రమ సమన్వయ అధికారి జి. సృజన అన్నారు. నగరంలోని కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో

మిగతా 3లో..

## ముగ్గురు కూలీలు దుర్మరణం



**దొనబండ క్వారీలో దుర్ఘటన**
- డ్రిల్లింగ్లో జారిన పెద్ద బండ రాళ్లు
- క్వారీ కార్మికులు అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం
- పొట్టకూటికై వచ్చి అనంతలోకాల్లోకి వెళ్లిన కూలీలు
- సహాయ చర్యల్లో అధికారులు నిమగ్నం

**కంచికచర్ల, జూలై 15 మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీలో సోమవారం ఉదయం జరిగిన దుర్ఘటన లో ముగ్గురు కూలీలు బలయ్యారు. దొనబండ కొండపై క్వారీలో బండరాళ్ళకు డ్రిల్లింగ్ చేస్తుండగా పెద్ద మొత్తంలో బండరాళ్లు జారి పడటంతో, ముగ్గురు క్వారీ కార్మికులు అక్కడిక్కడే దుర్మరణం చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. మృతదేహాలు పెద్ద పెద్ద బండ రాళ్ల కింద చిద్రమయ్యాయి.

మిగతా 3లో..

## సూపర్ మార్కెట్లో మాయాజాలం



### నెంబర్‌వన్ పేరుతో రెండో రకం సరుకులు

- మామూళ్ల మత్తులో పడి తనిఖీలు మరిచిన అధికారులు..!
- గుంటూరు జిల్లాలో పత్తా లేని ఆహార భద్రత శాఖ



- నిత్యావసర వస్తువుల విక్రయాలలో మాయ
- ప్రజలను నిలువునా మోసగిస్తున్న వ్యాపారులు
- ప్రతి సూపర్ మార్కెట్‌లో నాసిరకం సరుకులు

నాణ్యతకు.. నమ్మకానికి.. ప్రత్యేకత మా సూపర్ మార్కెట్.. సరసమైన ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువుల అమ్మకమే మాకు పెట్టింది పేరు.. అంటూ రకరకాల ఆఫర్లతో ప్రజలకు నెంబర్ వన్ పేరుతో నాసిరకం నిత్యావసర వస్తువులను వ్యాపారులు అంటగడుతున్నారు.. ప్రతి సూపర్ మార్కెట్ లో నాసిరకం, కాలం చెల్లిన నిత్యావసర వస్తువులను విక్రయిస్తూ ప్రజలను మోసగిస్తూ అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నారు.. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని సూపర్ మార్కెట్ల నిర్వాహకులు మాయ మాటలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.. సూపర్ మార్కెట్లను తనిఖీ చేయాల్సిన ఆహార భద్రతా అధికారులు నెలవారీ మామూళ్ల మత్తులో పడి తనిఖీలు చేయలేక పోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు:** ఉమ్మడి గుంటూరు జిల్లాలో సూపర్ మార్కెట్లలో నిత్యావసర వస్తువుల పేరిట వ్యాపారస్తులు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. నెంబర్ వన్ నిత్యావసర వస్తువుల విక్రయాల పేరుతో నాసిరకం, రెండోరకం నిత్యావసర వస్తువులను ప్రజలకు

మిగతా 3లో..

## ప్రజా సమస్యల పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ,

మిగతా 3లో..



- కూటమి ఘన విజయంలో జనసేన గెలుపే వెన్నెముక
- వైసీపీ నాయకుల్ని రాజకీయ ప్రత్యర్థులుగానే చూద్దాం
- ప్రతీ నాయకుడు విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి
- జనసేన పార్టీ పటిష్టానికి కృషి చేద్దాం
- ప్రజలిచ్చిన గొప్ప విజయాన్ని దుర్వినియోగం చేయొద్దు
- ఇష్టానుసారం ప్రవర్తిస్తే క్రమశిక్షణా చర్యలు
- జనసేన పార్టీ తరఫున ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సత్కారంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పవన్ కళ్యాణ్



## మనపై ఉంచిన నమ్మకాన్ని నెరవేరుద్దాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'భారతదేశ రాజకీయ చరిత్రలో జనసేన సాధించిన విజయం రాజకీయ నిపుణులకు, రాజనీతి శాస్త్ర విభాగంలో ఒక కేస్ స్టడీ అయ్యింది. జాతీయ స్థాయిలో నేను ఎక్కడికి వెళ్లినా నన్ను అమితంగా గౌరవించడానికి జనసేన విజయం ఎంతో దోహదపడుతుందనీ జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల ముకేష్ అంబానీ కుమారుడి వివాహానికి వెళ్లిన సమయంలోనూ అక్కడి అతిధులు జనసేన 100 శాతం స్ట్రయిక్ రేట్ విజయాన్ని ప్రస్తావిస్తూ ఇది ఎలా సాధ్యమని అడగడం గొప్పగా

మిగతా 3లో..

## శివాలయం అసిస్టెంట్ పూజారి శంకర శాస్త్రి కన్నుమూత.



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్** మంగళగిరి కొత్తపేటలో స్థానిక శ్రీ గంగ భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో అసిస్టెంట్ పూజారిగా పనిచేస్తున్న బూర్గుల శంకర శాస్త్రి సోమవారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె కలరు. శివాలయంలో సుమారు 45 సంవత్సరాల నుండి అసిస్టెంట్ పూజారిగా పనిచేస్తున్నారు. శంకర శాస్త్రి అంత్యక్రియలు ఆయన నివాస గృహం వద్ద 16వ తేదీ ఉదయం జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. శంకర శాస్త్రి భౌతికకాయాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గురుపౌర్ణమి మహోత్సవాలు ప్రారంభం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక విద్యానగర్ మూడో లైన్‌లోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీ సాయినాధుని సన్నిధానంలో సోమవారంగురు పౌర్ణమి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమైనాయి. బాబా విశేష అభిషేకాలు, అర్చనలు అలంకరణ, జరిగాయి. సామూహికశ్రీ సాయిరాం నా మ అఖండ సంకీర్తన ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు. గౌరవ అధ్యక్షులు యడ్లపాటి అశోక్ కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య కార్యదర్శి యడ్లపాటి స్వరూపరాణి కార్యదర్శిసంజీవరావు, ఆవుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## పొన్నూరులో రంగు మారిన మున్సిపల్ తాగునీరు... పట్టించుకోని అధికారులు



**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు పట్టణంలో మున్సిపాలిటీ సరఫరా చేసే త్రాగునీరు గత వారం రోజుల నుంచి రంగుమారి దుర్వాసన వెదజల్లు తుండటంతో ప్రజలు నీరు తాగాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతు న్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో రంగు, వాసన మారిన నీరు తాగితే రోగాల బారిన పడతామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి త్రాగునీటి ని శుద్ధిచేసి ప్రజలకు అందించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుద్ధ మైన. మంచినీరు అందిస్తారని ఆశిద్దాం....

## ఇంటింటికి బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం



**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు పట్టణంలోని 14వ సచివాలయ పరిధిలో సోమవారం బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ వైద్య సిబ్బంది వార్డులో ఇంటింటికి వెళ్లి బీసీజీ వ్యాక్సినేషన్ వేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బీసీజీవ్యాక్సినేషన్ వలన శరీరంలో రోగాలతో పాటు ప్రాణాంతకర వ్యాధులు శోకకుండా ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ప్రతి ఒక్కరు బీసీజీ ఇంజక్షన్ వేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు అందజేత



**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామ సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చిత్రపటాలు సచివాలయం సిబ్బందికి పొన్నూరు మండలం, కట్టెంపూడి గ్రామ సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పొన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ యొక్క చిత్రపటాలను సచివాలయం సిబ్బందికి గ్రామ కూటమి నాయకులు సోమవారం అందించారు. గ్రామస్థాయి పరిపాలనకు సిబ్బంది సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# GGHలో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే వేడుకలు..

### డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా ఉచిత ఆపరేషన్‌లు




ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సర్జరీ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ సుమిత శంకర్ తో కల్సి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కేక్ ను కట్ చేశారు. ప్లాస్టిక్ సర్జరీ వల్ల జరిగే ప్రయోజనాలు, పురోగతి గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఉచిత శస్త్రచికిత్స శిబిరాన్ని నిర్వహించిన్నట్లు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ విభాగం ఉన్నంత శిఖరాలకు తీసుకుని వెళ్లడం లో డాక్టర్ సుమితా శంకర్ గణనీయమైన కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ విభాగం ఫాసియోమాక్సిల్లరీ ట్రామా, హ్యాండ్, ఫింగర్ రీప్లాంటేషన్, ఫ్యాట్ గ్రాఫ్టింగ్, ఆంకోప్లాస్టీ మరియు ఆర్థోప్లాస్టీ రీకన్‌స్ట్రక్టివ్ ప్రొసీజర్‌ల వంటి కాస్మెటిక్ సర్జరీలను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులతో డిపార్ట్‌మెంట్ సేవలను విస్తరిస్తున్నారని ఆయన చెప్పారు. కాలిన గాయాలు, ప్లాస్టిక్ సర్జరీ కోసం ప్రత్యేకమైన యూనిట్లను, బ్రెస్ట్ క్లినిక్, డయాబెటిక్ ఫుట్, పాడియాట్రీ కేసుల ను చేస్తున్నారని ఆయన అన్నారు. డాక్టర్ సుమితా శంకర్ అభ్యర్థన మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య సేవా ట్రస్ట్ ద్వారా ఎనిమిది మంది రోగులకు శస్త్రచికిత్స చేసినట్లు ఆయన చెప్పారు. చీలిక పెదవి, సిండక్టిలీ, పోస్ట్-బర్న్ కాంట్రాక్చర్ కేసులతో పాటు, నరాల దెబ్బతినడం, ముఖ ఎముక పగుళ్లకు శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సుమితా శంకర్ మాట్లాడుతూ ఈ విభాగం ముగ్గురు ఫ్యాకల్టీ నుంచి పది మందికి పైగా వచ్చారని తెలిపారు. అధునాతన కేసులకు పరిధిని విస్తరించారని ఈ విభాగం రాష్ట్రం మొత్తానికి రెఫరల్ సెంటర్‌గా పనిచేస్తుందని ఆయన వివరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రలేఖ, ఆరుగురు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, జనరల్ సర్జరీ పోస్ట్ గ్రాడ్యుయేట్ల కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పోలయ్య, డాక్టర్ రామ్ రాజు, డాక్టర్ శైలజాతో పాటు నర్సింగ్, సిబ్బందితో పాటు మత్తుమందు నిపుణుల ప్రత్యేక బృందం పాల్గొన్నారని ఆయన వివరించారు.

# ఘనంగా మంగళగిరి రోటరీ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### సేవాకార్యక్రమాల్లో ఇతర రోటరీ క్లబ్‌లకు ఆదర్శం
### రోటరీ గవర్నర్ శరత్ చౌదరి కితాబు




**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి చినకాకానిలోని లిటిల్ విలేజ్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి 2024-2025 సంవత్సరానికి గాను ప్రెసిడెంట్ గా గాజుల శ్రీనివాసరావును ముఖ్య అతిథి, ఇనస్టలేషన్ ఆఫీసర్ గా హాజరైన రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. సెక్రటరీగా అందె మురళీమోహన్ ను పీడీజీ అన్నె రత్న ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి ట్రెజరర్ గా వడ్లమూడి శ్రీనివాసరావుతోపాటు మరో 21 మంది డైరెక్టర్లకు గవర్నర్ పిన్నింగ్ చేయగా.. డిప్యూటీ గవర్నర్ పాటిబండ్ల శివరంజని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇండక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మాజేటి వంశీకృష్ణ , ప్రత్యేక అతిథులుగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ప్రెసిడెంట్ రావూరి రమేష్ బాబు, బ్యాంక్ ఆఫ్ అమెరికా సోషల్ అంబాసిడర్ రూపరాజు చింతలపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి శరత్ చౌదరి మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ అంటే నాకు ఎంతో ఇష్టం.. ఎందుకంటే నేను కలలు కంటాను.. వాటిని సాకారం చేస్తారు. పుష్ కార్ట్స్ అయితేనేమి, ఎల్ ఎన్ 4, జెమ్ ఎంకే 1 కృత్రిమ చేతుల పంపిణీ అయితే నేమి మంగళగిరి రోటరీ క్లబ్ విజయవంతంగా నిర్వహించిందని కితాబు ఇచ్చారు. మంగళగిరి రాజధాని ప్రాంతంలో కీలకంగా వున్నందున మంగళగిరి రోటరీ క్లబ్ ప్రాధాన్యత పెరిగిందని, ఈ రోటరీ క్లబ్ కు డిస్ట్రిక్ట్ నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిస్ట్రిక్ట్ లో మంగళగిరి రోటరీ క్లబ్ అనతికాలంలోనే అనేక విలువైన సర్వీసు ప్రాజెక్టులను చేపట్టి ఇతర రోటరీక్లబ్ లకు మార్గదర్శకంగా నిలిచిందని పీడీజీ అన్నె రత్న ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు మంగళగిరి రోటరీ క్లబ్ కు నలుగురు ప్రెసిడెంట్లు సేవలందించారని చెబుతూ వీరందరికీ తలలో నాలుకలా గాజుల శ్రీనివాసరావు పనిచేశారని ఇప్పుడు ప్రెసిడెంట్ గా టీం అందరి సహకారంతో మరింతగా సేవలందించాలని, తన సహకారం కొనసాగుతుందని రత్న ప్రభాకర్ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా ప్రమాణ స్వీకారం చేసిన గాజుల శ్రీనివాసరావు స్వతహాగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి భక్తుడు కావడంతో దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం వేద ఆశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి రోటరీ క్లబ్ ట్రైనర్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, సర్వీసు ప్రాజెక్టు డైరెక్టర్ కాపరౌతు సుందరయ్య, పూర్వ ప్రెసిడెంట్లు అందె రేవంత్, త్రిపురమల్లు సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల్ని కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కల్యాణ్

- **కష్టం - ధర్మం తెలిసిన నేత జనసేనాని**
- **క్రియాశీలక సభ్యత్వ లక్ష్యం భద్రమైన భవితవ్యం సామాజిక బాధ్యత**
- **జనసేన కుటుంబ సభ్యులమని గర్వంగా చెప్పుకుందాం**
- **కూటమి విజయంలో క్రియాశీలక సభ్యులది కీలకపాత్ర**
- **రాష్ట్ర పునర్నిర్మాణంలో అందరం భాగస్వామ్యులవుదాం**
- **గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



జనసేన పార్టీ సిద్ధాంతాలు , భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కల్యాణ్ అని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్న నేపధ్యంలో ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టం , ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు. గత సంవత్సరంలో సుమారు ఆరు లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యా యని , మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు. ఈ నెల 18 నుంచి 28 వ తారీఖు వరకు జరిగే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు అహరహం కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు.

# స్థలాలు ఆక్రమణ లకు గురవుతుందంటూ మొరపెట్టుకుంటున్న గ్రామస్తులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్** దుగ్గిరాలమండల పరిధిలోని పేరగలపూడి గ్రామంలో స్థలాలను ఆక్రమించుకుంటున్నారంటూ గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. గ్రామంలోని స్మశాన వాటికను అధికార పార్టీకి చెందిన కొందరు ఆక్రమించారని ఈ స్థలంతో పాటు మరికొన్ని చోట్ల చుట్టూ ఫెన్సింగ్ వేసి గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రి మట్టి త్రవ్వించి గురి చేస్తున్నారని ఆక్రమణలకు శ్రీకారం చుట్టారంటూ గ్రామస్తులు లబోదిబోమంటున్నారు. గత ప్రభుత్వంలో ఈ గ్రామంలో ఇటువంటి ఆక్రమ ణలకు నోచుకోలేదని ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజులు కాకముందే పార్టీకి చెందిన కొందరు స్థలాల ఆక్రమణ లకు నడుం బిగించారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలోని పేరుగలపూడి గ్రామంలోని స్థలాల ఆక్రమణల విషయం నియోజకవర్గ నేతల. కనుసన్నలలోనే జరుగుతుందని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని స్థలాల ఆక్రములకు గురికాకుండా గ్రామంలో ప్రశాంత వాతావరణ0లో మెలిగే విధంగా చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు అధికారులను పదేపదే వేడుకుంటున్నారు.

# మనపై ఉంచిన నమ్మకాన్ని నెరవేరుద్దాం

(మొదటిపేజీ తరువాయి)

అనిపించింది. ఇది ఐదు కోట్ల ఆంధ్రులు మన మీద పెట్టుకున్న నమ్మకం అని మనం గుర్తించాలి. ప్రజలు ఇచ్చిన ఈ విజయం ఓ గురుతర బాధ్యత అని మరువద్దు. ఆ నమ్మకాన్ని నెరవేర్చాలి' అని ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. ఐదేళ్ల కిందట పరాజయం తర్వాత ఎన్నో దెబ్బలు తట్టుకుని ఇంతదూరం ప్రయాణించడం సాధారణ విషయం కాదనీ, మరొకరైతే పార్టీని అప్పుడే వదిలేసేవారన్నారు. గత పాలక పక్షానికి ఇప్పుడు 11 సీట్లు రాగానే అసెంబ్లీకే రాకుండా ఉండిపోయారు... అంటే ఓటమిని తట్టుకోవడం అంత సులభం కాదు అని చెప్పారు. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకం జనసేన పార్టీ సాగించిన పోరాట ప్రయాణం ఇంత దూరం నడిపించిందన్నారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ తరఫున ఎన్నికయిన లోక్ సభ సభ్యులకు, శాసన సభ, శాసన మండలి సభ్యులకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆత్మీయ సత్కారం చేశారు ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జనసేన పార్టీ సీట్లను పరిమితం చేసుకుని ఎన్నికల బరిలో దిగినప్పుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. మనం తీసుకున్న 21 సీట్లు 175లో తక్కువే కావచ్చు. కానీ కూటమి 164 చోట్ల విజయ దుంధుబి మోగించడంలో ఆ 21 సీట్లే వెన్నెముక అయ్యాయి. క్షేత్ర స్థాయిలో ప్రజలు జనసేన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఎక్కడా ఓట్లు చీలకుండా కూటమికి ప్రజలంతా అండగా నిలబడిన తీరు జనసేన పార్టీ పోటీ చేసిన ప్రతిచోటా గెలిచిన తీరు రాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చగలిగింది.

ఓ రాక్షస పాలన అంతం చేయడానికి ప్రజలు ఎంతో నిశ్శబ్దంగా, క్రమశిక్షణగా చేసిన ఓటు పోరాటం గొప్పది. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో డబ్బు వెచ్చించి మరీ వచ్చి ఓట్లు వేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు. ఆ ప్రజాస్వామ్య విలువలను మనం పూర్తిగా గౌరవించాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో పాటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని మనమంతా సమష్టిగా పని చేసి ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**అరాచక పాలనపై ప్రజలు తిరగబడ్డారు**

గత వైసీపీ పాలనలో ప్రజలంతా భయం గుప్పెట్లో బతికారు. కోట్లాది మంది ప్రజలు మార్పు కోసం ఆశగా ఎదురుచూశారు. రోడ్డు మీదకు రావాలంటే భయం. అభిప్రాయం తెలియచేయాలంటే భయం. కనీసం సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక పోస్టు పెట్టాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. బూతులు, బెదిరింపులు, కేసులు, వ్యక్తిగత దూషణలు గత ప్రభుత్వంలో నిత్యకృత్యం అయిపోయాయి. సాక్షాతూ ప్రజల చేత ఎన్నికయిన ఎంపీని బంధించి భౌతికంగా హింసించిన తీరు అందరికీ తెలిసిందే. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని 54 రోజుల పాటు జైల్లో పెట్టించిన తీరు కూడా అవగతమే. గత ప్రభుత్వ దాష్టికాలను బలంగా ఎదురొడ్డి నిలిచింది ఒక్క జనసేన పార్టీ మాత్రమే. జనసైనికులు, వీర మహిళలు తప్పు జరిగిన ప్రతి చోటా రోడ్ల మీదకు వచ్చి పోరాడిన తీరు ఐదు కోట్ల మంది ప్రజలకు బలం అయ్యింది. అదే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచింది. ఎన్నో పోరాటాలు, ఎంతో కష్టం, శ్రమ పడిన జనసైనికులకు, నాయకులకు ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా నమస్కారాలు. జనసేన పోటీ చేయని చోట కూడా బలంగా నిలబడి కూటమి ప్రభుత్వం రావడానికి అన్ని విధాలా సహకరించిన వారికి మనస్ఫూర్తిగా అభినందనలు.

**మన బలం 20 శాతానికి పెరిగింది..** పొట్టి శ్రీరాములు, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల సేవలు మనం మర్చిపోతే కృతఘ్నులుగా మిగిలిపోతాం. అలాంటి మహనీయుల ప్రేరణతోనే ఏ పదవీ ఆశించకుండానే రాజకీయ ప్రయాణం మొదలుపెట్టాను. పదవి ఉన్నా లేకున్నా కడవరకు ప్రజల కోసం పని చేయాలన్న తపనతోనే రాజకీయాలు మొదలు పెట్టాను. ఈ ప్రయాణంలో ఇప్పటి వరకు అధికారం చూడలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కీలకమైన శాఖలను తీసుకున్నాం. ఈ శాఖల్లో తగిన విధివిధానాలు నిర్ణయించి శాఖలను పటిష్టంగా తీర్చిదిద్దిన తర్వాత ఈ బాధ్యతలు కూడా తగిన విధంగా అప్పగిస్తాను.

## ప్రజా సమస్యల పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.గంగ రాజు, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీఓ పి. శ్రీఖర్, డీఆర్డీఏ , డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్ , పి.ఉమా దేవి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 230 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులను అధికారులు ఫిజికల్ గా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల పరిష్కారం పై శాఖల వారిగా అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువు లోపు ఫిర్యాదులు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు పరిష్కరిస్తూ చేసిన ఎండార్స్ మెంట్ ను తదుపరి సమావేశంలో పరిశీలించడం జరుగుతుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి కౌంటర్లు సకాలంలో దాఖలు పర్చాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై తక్షణమే స్పందించి కంటెమ్ట్ కేసులు రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి వుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటి సిఈఓ మోహన్ రావు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , డిసిఓ వీరాచారి , ఎస్.ఈ పంచాయితీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య , సిపిఓ శేషశ్రీ , సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూధన్, డిఈఓ శైలజ, జిల్లా ఉపాధి అధికారి రఘు, జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, ఎల్ డి యం మహీపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపడుతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం జలశక్తి అభియాన్ కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపట్టి పూర్తి అయిన, చేపడుతున్న పనుల ప్రగతిని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ డ్కెటరెక్టర్, జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి బి. మాధవరావు, 'సి' ఎస్ఆర్ శాస్త్రవేత రేస్మా ఎస్ రామన్ పిళ్ళైకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టుని ఒడిసిపట్టే కేంద్ర ప్రభుత్వ నీటి సంరక్షణ నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచే జలశక్తి అభియాన్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని రెండు దశలలో చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో తొలి సారిగా జలశక్తి అభియాన్ 2019 జూల్కె నుండి అక్టోబర్ వరకు మొదటి దశ, రెండవ దశలో నవంబర్ నుండి డిసెంబర్ వరకు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో యంజిఎన్ ఆర్ఇజిఎస్, జల వనరులు, అటవీ, వ్యవసాయ, ఉద్యాన, ఆర్‌డబ్ల్యుఎస్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల సమన్వయంతో జల సంరక్షణ, వర్షపు నీటి పెంపుదలకు ఫార్మపాండ్ చెక్‌డ్యాం పనులలో భాగంగా చిన్న సన్న కారు రైతుల పొలంలో పంట కుంటలు, ఊట కుంటల తవ్వకం, నదీ పరీవాహక ప్రాంతాలలో చెక్‌డ్యాం నిర్మాణం, రూఫ్‌వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, సాంప్రదాయ నీటి వనరులు /చెరువుల పునరుద్ధరణలో చెరువులు పూడిక తీయడం, గట్లపై మొక్కల పెంపకం, కాలువల పూడిక తీయడం, బోర్‌వెల్ రిఛార్జ్ నిర్మాణాలు, వాటర్ షెడ్ల అభివృద్ధి సమగ్ర అటవీకరణలో పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. చెరువులలో పూడిక తీత, గట్ల వెంబడి మొక్కలు నాటడం, ఆహ్లాదకర వాతావరణం కల్పించడం వంటి లక్ష్యంతో చేపట్టిన అమృత్ సరోవర్ కార్యక్రమంలో 75 చెరువుల లక్ష్యానికి మించి 77 చెరువులలో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. చేపట్టిన, చేపడుతున్న, పూర్తి అయిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్, మ్యాపింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇన్ఫఫర్‌మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ (ఐఇసి)లో భాగంగా జలశక్తి అభియాన్ కార్యక్రమం పై గ్రామాలలో టామ్%-%టామ్, కరపత్రాలు, గ్రూప్ మీటింగ్, గ్రామ సభలు, జిల్లా, మండల మహిళ సమైఖ్య సమావేశాలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు, విద్యార్థులకు జలశక్తి అభియాన్ ద్వారా ప్రతీ నీటి బొట్టును వడిసి పట్టె విధంగా సంరక్షించే కార్యక్రామలపై అవగాహన కల్పించామన్నారు. ఈ ఏడాది వర్షకాల బుతుపవన సీజన్‌లో జలశక్తి అభియాన్ ద్వారా అమృత్ సరోవర్ ద్వారా 55 చెరువుల అభివృద్ధి, చిన్న సన్న కారు రైతుల పొలాల్లో 393 పంట కుంటల తవ్వకం, సాంప్రదాయ నీటి వనరులు /చెరువుల పునరుద్ధరణలో 527 పనులు, కాలువలలో పూడిక తీసేందుకు 3000 పనులు, 459 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో అభివృద్ధి పనులు, 28 మినీ పెర్కొలేషన్ ట్యాంకుల అభివృద్ధి పనులు, కొత్త పశువుల చెరువుల అభివృద్ధి పునరుద్ధరణలో 117 పనులు, 131 రూఫ్ వాటర్ హార్వస్టింగ్ నిర్మాణాలు, 63 సరిహద్దు, భూసారం, తేమ సంరక్షణ కందకాల నిర్మాణ పనులు, మొత్తంగా 4,804 పనులను 60 కోట్ల 58 లక్షల వ్యయంతో చేపట్టామని ఇప్పటికే కొన్ని పనులు పూర్తి కాగా మరి కొన్ని ప్రగతిలో ఉన్నామని జిల్లా కలెక్టర్ జి. సృజన వివరించారు.

జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి బి. మాధవరావు మాట్లాడుతూ జలశక్తి అభియాన్ ద్వారా జిల్లాలో చేపడుతున్న పనులు బేషుగ్గా ఉన్నాయని పనులను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్, మ్యాపింగ్ నిర్వహించడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి వనరులు ఉన్న ప్రాంతాలలో ఆక్రమణలను తొలగించాలని ప్రతీ నీటి బొట్టును రూఫ్ వాటర్ హార్వస్టింగ్ నిర్మాణాల ద్వారా భూమిలోకి ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని చోట్ల స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. సి' ఎస్ఆర్ శాస్త్రవేత రేస్మా ఎస్ రామన్ పిళ్ళై మాట్లాడుతూ క్యాచ్ ది రైన్, వర్షపు నీటిని వడిసి పట్టడం ప్రధాన అంశంగా నిర్వహిస్తున్న జలశక్తి అభియాన్‌లో పంచాయతీ భూములు, నిరుపయోగ భూములలో రీఛార్జి నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. భూగర్భ జల శాఖ జిల్లా అధికారి నాగరాజు మాట్లాడుతూ 2023-2024 సంవత్సరం జనవరి నుండి మే వరకు గత 2022-2023 సంవత్సరం వర్షపాతంతో పోలిస్తే తక్కువ వర్షపాతం నమోదు కావడం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా విసన్నపేట, రెడ్డిగూడెం, మైలవరం మండలాలలో భూ గర్భ జలాల వినియోగం పెరగడం వలన భూగర్భ జలాల స్థాయి 0.65 మీటర్ల దిగువున ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జలశక్తి అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశాం. సమావేశంలో డ్వామా ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ జే.సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నాగమణెమ్మ, ఉద్యాన శాఖ అధికారి పి. బాలాజీ కుమార్, డిఆర్డిఏ పిడి కే. శ్రీనివాసరావు, డిపిఓ శివప్రసాద్ యాదవ్, ఎస్ సి ఆర్ డబ్ల్యూ ఎస్ఇ డి.వి రమణ గ్రౌండ్ వాటర్ డిడి నాగరాజా సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## సూపర్ మార్కెట్లలో.. మాయాజాలం

(మొదటిపేజీ తరువాయి)

అంటగడుతూ మోసగిస్తున్నారు. ప్రతి సూపర్ మార్కెట్ లో నాసిరకం, కాలం చెల్లిన నిత్యావసర సరుకులను విచ్చలవిడిగా విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. సూపర్ మార్కెట్లలో ప్రజలకు అవసరమైన ప్రతి వస్తువును ప్యాకింగ్ చేసి విక్రయాలు చేపడుతున్నారు. ప్యాకింగ్ చేసే నిత్యావసర వస్తువులలో అత్యధికంగా రెండో రకం వస్తువులనే ప్రజలకు విక్రయిస్తున్నారు.

**తూకాలలో మోసం.. ధరల్లో దగా..**

సూపర్ మార్కెట్లలో ప్యాకింగ్ చేసే నిత్యావసర వస్తువులలో సూపర్ మార్కెట్ల నిర్వాహకులు తూకాలలో ప్రజలను మోసగిస్తున్నారు. పలుచోట్ల ప్యాకింగ్ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా అన్ని రకాల వస్తువులు చేపడుతున్నారు. ఆయా సూపర్ మార్కెట్ల పేరుతో స్టిక్కర్లు తయారుచేసి సరుకుల ప్యాకింగ్ పై అంటిస్తున్నారు. ప్యాకింగ్ చేసిన వస్తువులలో 25 నుంచి 50 గ్రాములు తగ్గించి వినియోగదారులకు అంటగడుతున్నారు. అలాగే 25 కేజీల బియ్యం బస్తాలో కేజీ నుండి 2 కేజీల వరకు తగ్గించి వినియోగదారులకు అంటగడుతున్నారు. ఇక బియ్యం ప్యాకింగ్ కి సంబంధించి స్థానికంగా అనుమతులు లేకుండానే బ్రాండ్ సృష్టించి బియ్యం ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. చాలా సూపర్ మార్కెట్లకు ప్యాకింగ్ అనుమతులు లేకుండానే సొంత బ్రాండ్లను ముద్రించుకుని దొడ్డిదారి వ్యాపారం కొనసాగిస్తున్నారు.

**పత్తాలేని ఆహార భద్రత శాఖ అధికారులు..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సూపర్ మార్కెట్లు, కిరాణా షాపులను తనిఖీ చేయాల్సిన ఆహార భద్రత శాఖ అధికారులు ఆచూకీ లేకుండా పోయింది. నెలవారీ మామూళ్ల కోసమే సూపర్ మార్కెట్లు, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ లతో ఒప్పందాలు చేసుకుని మామూళ్ల వసూళ్ళకే పరిమితమవుతున్నారు. సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాలలో నాణ్యత లేని నాసిరకం వస్తువులు, కాలం చెల్లిన వస్తువులను అమ్ముతున్నా కనీసం వాటిని తనిఖీ చేసే నాథుడు లేకుండా పోయాడు. హొటళ్ళలో జరుగుతున్న నాణ్యత లేని ఆహార పదార్థాల విషయంలో ఉన్నతాధికారులు, పాలకులు సీరియస్ గా తీసుకోకపోగా హొటళ్లకు అవసరమైన సరుకులు సరఫరా చేసే సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల తనిఖీలను ఆహార భద్రత అధికారులు గాలికి వదిలేశారు. దీంతో సూపర్ మార్కెట్ల నిర్వాహకులు నాణ్యత లేని, నాశిరకం నిత్యావసరాలను ప్రజలకు అంటగడుతూ దోపిడీకి పాల్పడుతున్నారు.

## ముగ్గురు కూలీలు దుర్మరణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రోయిక్లైన్లు, పెద్దపెద్ద మిషన్లతో బండరాళ్లను తొలగించి మృతదేహాలను వెలికి తీసే పనిలో క్వారీ యాజమాన్యం, పోలీసులు నిమగ్నమయ్యారు. క్వారీలో కార్మికులు మృతి చెందిన వార్త ఈ ప్రాంతంలో సంచలనంగా మారింది. పొట్ట చేత పట్టుకొని వేరే రాష్ట్రాల నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన కార్మికుల బతుకులు బండ రాళ్ళ కింద ఛిద్రమయ్యాయి. అత్యంత విషాదకర సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో దొనబండ పవన్ క్రషర్ కి చెందిన క్వారీలో బ్లాస్టింగ్ పూర్తయింది. బ్లాస్టింగ్ అనంతరం వెలువడిన పెద్దపెద్ద బండల స్లాబులను చిన్నవిగా చేసి బ్లాస్ట్ చేసేందుకు సోమవారం ఉదయాన్నే నలుగురు కార్మికులు క్వారీ కి చేరుకొని బండరాళ్లకు బెజ్జాలు పెడుతున్నారు. జి.కొండూరు మండలం చెరువు మాధవరం గ్రామానికి చెందిన డ్రిల్లింగ్ యజమాని బత్తుల దుర్గా రాజ్ (23), జి కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో నివసిప్తున్న ఒడిషా డ్రిల్లర్ బిబి నాయక్ (42), చెవుటూరు లోనే నివసిస్తున్న చత్తీస్ఘడ్ కార్మికుడు రామ్ దేవ్ భాగేల్ (33)లు పెద్దపెద్ద బండరాళ్లకు బెజ్జాలు పెడుతున్నారు. ఈ క్రమంలో బ్లాస్టింగ్ కు కదిలి లూజుగా మారిన పెద్ద పెద్ద బండ రాళ్లన్నీ ఒక్కసారిగా జారి కొండ నుంచి దిగువ భాగంలో పడిపోయాయి. ముగ్గురు కార్మికులూ కిందకు జారి పడిపోయారు. దీంతో దుర్గారాజ్, బీబీ నాయక్, రామ్ దేవ్ బాహేల్ పెద్ద పెద్ద బండరాళ్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. అయితే వీరితో పని చేస్తున్న మరో వ్యక్తి సంఘటనా స్థలానికి కొంత దూరంగా ఉండటంతో అతను క్షేమంగా బయటపడి సమాచారాన్ని తెలియజేశాడు. సమాచారం అందుకున్న కంచికచర్ల పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. క్వారీ యజమానుల సహకారంతో బండరాళ్ల కింద చిక్కుకుపోయిన మృతదేహాలను పెద్దపెద్ద యంత్రాలతో వెలికి తీసే పనిలో నిమగ్నమయ్యారు. నందిగామ ఏసీపి రవి కిరణ్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు, కంచికచర్ల ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, హైమావతి లు సంఘటన స్థలంలో ఉన్నారు.

## మన ఊరు-మన కొండ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని విటమరాజు పల్లె వద్ద గల శాంతి ఆశ్రమ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 17వ తారీకు బుధవారం తొలి ఏకాదశిని పురస్కరించుకొని హిమాలయ గురుజీ ఆశ్రమంలో గురూజీ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ కొండపైన వెలసియున్న గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నియోజవర్గ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, జిల్లా ఎస్పీ పి అరుణ్ బాబు,జిల్లా కలెక్టర్ చేతుల మీదగా వేలాదిమంది భక్తుల సమక్షంలో అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం 6:30 కు అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల మోహనరావు,తాతా రమేష్, పెండ్యాల కాశి,కొప్పురావూరి సుధాకర్, పెండ్యాల సురేష్, పరుచూరి సత్యనారాయణ,డి టి వి ఎస్ స్వామి, పెండ్యాల పుల్లారావు, వీరాస్వామి నాగమణి, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం మానవ సేవా సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు పీవీ సురేష్ బాబు%శీ% ఆధ్వర్యంలోపట్టణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.తన పుట్టినరోజు సందర్భంగా రక్త దానం చేసిన వారందరికీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు.రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పీవీ సురేష్ బాబునిఆయన అభినందించారు.ఈ రక్తాన్ని ప్రభుత్వాసుపత్రికి అందించి పేద ప్రజలు ప్రాణాన్ని కాపాడటం ముఖ్య ఉద్దేశమని, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు 59పుట్టినరోజు కాబట్టి 59 మంది చేత రక్తం ఇప్పిస్తున్నామని పివి సురేష్ బాబు అన్నారు.మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జున రావు మాట్లాడుతూ మంచి ఆదర్శమైనటువంటి కార్యక్రమాలు చేస్తూ పీవీ సురేషు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి లీలావతి, మానవ సేవా సమితి సభ్యులు జాబీర్ శేఖర్, పౌలు, రామయ్య, బాజీ, రవీంద్ర, ఆంటోనీ, కిరణ్, శ్రీను గోవిందు, హుస్సేన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రెజ్లర్ నితీష్‌కు ఎమ్మెల్యే “కన్నా” అభినందనలు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని రెంటపాళ్ల గ్రామానికి చెందిన గుర్రం రామాంజనేయులు, యశోదల కుమార్తె నీతిశ తమిళనాడు రెస్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ సౌత్ ఇండియా అండర్ -23 రెసిల్లింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గుంటూరులోనే ఆయన నివాసంలో కలిశారు. ఎమ్మెల్యే కన్నా వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గ కేతిని ఖ్యాతిని పెంచే విధంగా గర్వించదగ్గ విజయం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు భవిష్యత్తులో ఎన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

- కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం
- లఘు చిత్ర ప్రదర్శన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద జులై 18 వ తేది నుండి ఆగస్టు 2 వ తేది వరకు నిర్వహించే కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో 18-07-2024 నుండి 02-08-2024 వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మొదటగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లెప్రసి అధికారి డా. డి. శ్రీనివాసులు జిల్లాలో చేపట్టే కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంపై వివరించడం జరిగింది. కుష్టు వ్యాధి క్యూరబుల్ డీసీజ్ అని , అయితే క్రమం తప్పక యండిటి ( మల్టీ డ్రగ్ థెరపీ) మందును వేసుకోవాలని , ఉచితంగా ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలైన చర్మంపై స్పర్శ లేని మచ్చులు , మందమైన మెరిసే జిడ్డు గల చర్మం ( చర్మం ఉబ్బెత్తుగా ) బత్తాయి తొక్కలాగా వుండటం , చెవులపై, వీపుపై , ఎదపై నిప్పో లేని బొడిపెలు , కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం , కనురెప్పలు మూతపడకపోవడం , ముక్కుడిబ్బడ , ముక్కులోనుంచి రక్తం కారడం , కాళ్ళు , చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి వుండుట , అరచేతులు , అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం , చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం , చేతుల నుండి వస్తువులు జారిపోవడం , కాళ్ళకు చెప్పులు జారిపోవడం , తెలియకుండానే చేతులు , కాళ్ళలో బొబ్బలు రావడం , చేతి వెళ్ళు , కాలి వెళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు వున్న ఎడలా ఆరోగ్య కార్యకర్తలు సర్వే చేయడానికి వచ్చే సందర్భంలో చూపించుకొని తక్షణ వైద్య సహాయాన్ని పొందవచ్చన్నారు. అలాగే ప్రతి ఆరోగ్య కేంద్రంలో యండిటి మందులు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని వివరించారు. గత ఏడాది జూన్ మాసంలో మరియు డిసెంబర్ మాసంలో కూడా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ 6 వ తేది వరకు 13 క్రొత్త కేసులను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 67 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్ ను 322 మందికి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ఏ ఎన్ ఎం , ఆశా వర్కర్ల తో పాటు ఒక పురుష సచివాలయ ఉద్యోగిని టీముగా ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఇందుకు గాను సమన్వయ కమిటీ అధికారులు యంపీడీఓ లు , మున్సిపల్ కమిషనర్లు , రెవెన్యూ అధికారులు , జిల్లా పరిషత్ సిఈఓ , విద్యాశాఖాధికారులు , జిల్లా పంచాయితీ అధికారి , స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ , సాంఘీక సంక్షేమ శాఖాధికారులు సర్వే చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. సీజనల్ వ్యాధులైన మలేరియా , డెంగ్యూ ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించి దోమల నివారణ చేపట్టాలన్నారు. మున్సిపల్ , జిల్లా పరిషత్ , పంచాయితీ , వైద్య శాఖాధికారులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సజావుగా చేపట్టి కీటక జనిత రోగాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై రూపొందించిన ప్రచార పోస్టర్లను , కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.గంగ రాజు, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీఓ పి. శ్రీఖర్, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్ , పి.ఉమా దేవి, జెడ్పీ డిప్యూటి సిఈఓ మోహన్ రావు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి , ఎస్ సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. శ్రావణ బాబు , డిసిఓ వీరాచారి, ఎస్.ఈ పంచాయితీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య, సిపిఓ శేషశ్రీ , డిపిఓ కే.శ్రీదేవి , ఐసిడీఎస్ పీడీ ఉమాదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూధన్, డిఈఓ శైలజ, జిల్లా ఉపాధి అధికారి రఘు, జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, ఎల్ డి యం మహీపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తిరునాళ్లకు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలి : అడిషనల్ ఎస్పీ

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని కొండా మీద వేంచేసి ఉన్న రామ లింగేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం జరగబోవు తొలి ఏకాదశి తిరుణాల సందర్బంగా పల్నాడు జిల్లా ఎస్పీ కే శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రజల భద్రత నిమిత్తం సోమవారం కొండ పైన అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి సందర్శించారు. తిరుణాల సందర్బంగా వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించాలిసిన బాధ్యత పోలీస్ లకు ఉందని వినుకొండ పోలీస్ లకు ఎస్పీ తెలిపారు.పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ ఎస్ సాంబశివరావు,పట్టణ ఎస్సైకత్తి స్వర్ణలత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం





**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా బంజార సేవ సంఘం వారి ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ తీసుకునే విద్యార్థులకు ఆలిండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు జాటావత్ రాంబాబు నాయక్ ఆర్థిక సహాయం అందజేశారు.ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదగా కోచింగ్ తీసుకునే విద్యార్థులకు ఆర్థికసాహాయం అందజేయటం జరిగింది.బస్టాండ్ ఎదురుగా నున్న ఆవ్యారు పంక్షన్ హల్ లో ఎమ్మెల్యే జివి ఆంజనేయులుకి రాంబాబు పులమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఆనంతరం రాంబాబు మాట్లడుతు ఎమ్మెల్యే జీవీ స్ఫూర్తితోనే తను యిలాంటి సేవ కార్యమాలు చేస్తున్నాను అని,అందులో బాగంగా పేద విద్యార్థులకు ఆర్థిక సహయం చేయాలానే సంకల్పంతో ఈ కార్యక్రమం చేయటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం జివి మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా రాంబాబు పేద బంజార బిడ్డలకు డియస్ సి కోచింగ్ కోసం ఆర్థిక సహయం అంద చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందు ముందు రోజుల్లో ఇంకా యిలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు.బంజార సేవ సంఘం ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి వారి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు.ఈకార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,టిడిపి జిల్లా ఆధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు,మీడియా ఇంచార్జ్ వెంకటరావు, సువర్ణ కుటీర్ ఎండి మర్రి సత్యనారాయణ,ఆల్ ఇండియా బంజార సేవ సంఘం అన్నీ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టీడీపీ లక్ష్యం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** గంజాయి రైత రాష్ట్రంగా తీర్చిదిద్దటమే టిడిపి లక్ష్యమని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గత ఐదేళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వంకు దక్కుతుందని, గత ఐదేళ్ల నుంచి ఇప్పటివరకు కూడా వైసిపి ముఖ్య నాయకుల కనుసన్నల్లోనే గంజాయి అక్రమ రవాణా సాగుతుందని శ్రీధర్ ధ్వజమెత్తాడు. సోమవారం పల్నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు గంజాయి లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ధన దాహంతో విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి అక్రమంగా డబ్బు సంపాదించుకోవాలని ఆశతో ప్రశాంతమైన పల్లెల్లోకి సైతం గంజాయిని తీసుకొచ్చిన ఘనత వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలకి చెల్లుతుందన్నారు. ముఖ్యంగా గడిచిన ఐదేళ్ల కాలంలో మైనర్ బాలుర నుంచి స్కూల్లు ,కాలేజీలు టార్గెట్ గా పెట్టుకొని వారికి మత్తు అలవాటు చేసి గంజాయి, తర్వాత మాదక ద్రవ్యాలను అలవాటు చేసి వారి జీవితాలను నాశనం చేసిన చరిత్ర వైసిపి పార్టీదన్నారు. గత ఐదేళ్ల అరాచకాల నుంచి ఇప్పుడేకోలుకుంటున్న రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర హోంశాఖ రాష్ట్రంలో గంజాయి లేకుండా చేయాలనిలక్ష్యంతో ముందుకు సాగుతుందని రానున్న రోజుల్లో గంజాయి లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగుతున్న చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న అధికారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఎక్కడ లోటుపాట్లు లేకుండా పార్టీలు చూడకుండా యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని గంజాయిని తరిమికొట్టే విధంగా ప్రతి ఒక్క అధికారి వ్యవహరించాలని దానికి కూటమి ప్రభుత్వ శ్రేణులు సహకరించాలని ఆయన సూచించారు. రాష్ట్రం వ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు, యువతి యువకులు తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు కూడా గంజాయి మత్తులోనేజరుగుతున్నాయని పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను సక్రమ మార్గంలో నడిపే విధంగా వ్యవహరించాలని ఆయన సూచించారు .అదేవిధంగాప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలన లక్ష్యం గా పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కే మస్తాన్ షరీఫ్, బెల్లంకొండ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతిసముద్రం, నరసరావుపేట పార్లమెంటు కమిటీ కార్యదర్శి తమ్మిశెట్టి సత్యాన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కుండపోత వర్షం





**క్రోసూరు, మేజర్ న్యూస్**

క్రోసూరు మండలంలోని అన్నీ గ్రామాలలో సోమవారం కుండపోత వర్షం కురిసింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో వ్యవసాయ కూలీలు తీవ్ర అవస్థలుపడ్డారు. అన్నీ గ్రామాలలోని ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. పలు నివాస ప్రాంతాలలో మురుగు నిల్వలు తాటకాలను తలపించాయి. పారిశుధ్య చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికారులుపై ఉంది. కాగా నిన్నా మొన్నటి వరకు లేని వర్షం రెండ్రోజులుగా కురుస్తుండటంతో పంటపొలాలుకు జీవం పోసినట్లుగా అయింది. వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి




- యుఎస్ 450 మిర్చి విత్తనాలు వేసి నష్టపోయిన రైతులు
- ఏపూరి గోపాల్ రావు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో యుఎస్-450 నకిలీమిర్చి విత్తనాలు వాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరిగోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన తాళ్లచెరువు రైతులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల రావు మాట్లాడుతూ తాళ్ళచెరువు గ్రామంలో 100 మందికి పైగా రైతులు 250 ఎకరాల్లో యూఎస్ 450 మిర్చి విత్తనాలు సాగు చేశారని, కంపెనీ వారు చెప్పిన సమయానికి పంట రాకపోగా కంపెనీ వారిని, మరియు వ్యవసాయ,ఉద్యాన అధికారులను కూడా సంప్రదించడం జరిగిందన్నారు. అనంతరం కంపెనీ వారు, వ్యవసాయ అధికారులు పంట పొలాలు సందర్శించి కొంత ఆలస్యంగా పంట దిగుబడి వస్తుందని రైతులకు చెప్పడంతో ఆశతో దాదాపుగా 180 నుంచి 200 రోజులు దాకా పంటకు పెట్టుబడులు పెట్టడం జరిగిందని అన్నారు. ఇంకా ఎంతకాలమైనా పంట రాకపోవడంతో కంపెనీ వారిని సంప్రదిస్తే వారు రైతుల నుండి బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్, తీసుకొని నష్టపరిహారం ఇస్తామని ఆశ చూపి నేటికీ ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులు నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్ ను శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ అరుణ్ బాబు వ్యవసాయ, ఉద్యాన అధికారులను పిలిచి వారం రోజుల్లోగా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అచ్చంపేట మండల కార్యదర్శి రావెళ్ళ వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరుని దర్శించుకున్న పల్నాడు జిల్లా ఎస్పీ. కే. శ్రీనివాసరావు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



నరసరావుపేట మండలం ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ ను కుటుంబ సమేతం గా త్రికోటేశ్వరుని దర్శించుకున్న జిల్లా %ంజూ% శ్రీనివాసరావును ఆలయ అర్చకులు నిర్వహించారు. రాష్ట్ర పండుగగా కొనియాడే శివరాత్రి రోజున జాగారం చేసే కోటప్పకొండను కుటుంబంతో కలిసి దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఎస్పి అన్నారు.

## రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలి

**సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు**




**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** నియోజవర్గము లోని రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం ఎరువులను అందించాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ పత్తి, మిర్చి పసుపు తోటలకు లక్షల ఖర్చుపెట్టి వ్యవసాయం కొనసాగిస్తున్న రైతన్ననికి సబ్సిడీ బై ఎరువులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో అధిక రేట్లతో రైతులు కొనే పరిస్థితి లేదని వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకొని రైతులకు సబ్సిడీపై అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సాగు చేసుకునే రైతులకు యంత్రాలు సంబంధించిన పనిముట్లను సబ్సిడీపై అందించాలని కోరారు.

## పేదలకు భోజన ప్యాకెట్లు అందజేత



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** అమ్మ చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో పట్టణంలోని వడ్డవల్లికి చెందిన జక్కుల బాలసుబ్రమణ్యం కుమారుడు జక్కుల అద్విక్ చంద్ర పుట్టిన రోజు సందర్భంగా భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. రైల్వే స్టేషన్, తాలూకా సెంటర్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలోని అన్నార్తులకు ఈ భోజనం ప్యాకెట్లు అందజేసి అనంతరం మాట్లాడారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో అభాగ్యులకి, వలస కూలీలకి అన్నదానం చేస్తూ ఎంతోమంది హృదయాలకు చేరువయ్యారని అన్నారు. మునుముందు ఇలాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు పిక్కిలి శివ, శనగల బ్రహ్మం, కంటూ మల్లేశ్వరరావు, తదితరులు. పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వెంకటసుబ్బారెడ్డిని అరెస్టు చేయాలి?

**డివిఎంసి రాష్ట్ర కమిటీ, ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి**



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం వెన్న పేరూరు గ్రామంలో దళితుడు కదిరి ప్రభాకర్ పక్క గ్రామంలో తన బంధువు మరణించగా ఉదయం వెళ్లి సాయంత్రం భూస్థాపన కార్యక్రమం ముగించుకొని ఇంటికి నడుచు కుంటూ వస్తుండగా నీరసము వచ్చి ఒక అరుగు మీద పడుకోగా అరుగుకు ఎదురుగా ఉన్న గజ్జల వెంకట సుబ్బారెడ్డి కులం పేరుతో నోటికి వచ్చినట్లు దుర్భష లాడుచు అతనిని ఇష్టం వచ్చినట్లు కొట్టగా అప్పటికి నీరసంతో ఉన్న ప్రభాకర్ స్పృహ తప్పిపోగా వెంకట సుబ్బారెడ్డి పోతావా లేదా అంటూ తన కిరాణా షాపు మరియు హోటల్ లోని సలసల కాగుతున్న వేడి నూనెను తీసుకువచ్చి ప్రభాకర్ పై పోసిన గజ్జల వెంకట సుబ్బారెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు నాన్ బెయిల్ బుల్ కేసు కూడా కట్టాలి ప్రభాకర్ కు న్యాయం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే ఎంపీ మంత్రి మరియు జిల్లా ఎస్పీ. జిల్లా కలెక్టర్ మరియు హోం శాఖ మంత్రి చర్యలను తీసుకోవాలని డివిఎంసి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ గౌరవ అధ్యక్షులు గార్లపాటి దాసు కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి అధ్యక్షులు చిలక భాస్కరరావు డిమాండ్ చేస్తూ కదిరి ప్రభాకర్ కుటుంబమును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.

# ఘనంగా బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు జన్మదిన వేడుకలు



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఈ రోజు క్రోసూరు లో బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి. సి. సంఘ నాయకులు పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం అధ్యక్షులు దాసరి తిరపాతి రావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మచారి, క్రోసూరు మండలం అధ్యక్షులు కొనంకి గురునాదం, నియోజకవర్గం బి.సి. యువజన అధ్యక్షులు మల్లాల రామాంజనేయులు, గౌరవ అధ్యక్షులు ఉరే రోశయ్య, నియోజకవర్గ బి.సి. ప్రచార కార్యాదర్శి ఈశ్వంరావు, క్రోసూరు బి.సి. సోదరులు పాల్గొనటం జరిగింది.

## కార్యకర్తలను పరామర్శించిన తెదేపా నాయకుడు వరప్రసాద్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** సీనియర్ తెదేపా నాయకులు సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వివిఎస్ ప్రసాద్ సోమవారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న కాశీపాడు గ్రామ బూత్ కన్వీనర్ రత్నం మరియూ పాటిబండ్ల గ్రామనికి చెందిన పాటిబండ్ల రమేష్‌ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ఆర్థిక సాయం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దకూరపాడు మండల మాజీ ఉపాధ్యక్షులు మల్లెల నరసయ్య మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణ కోసమే గీతా సప్తాహం

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెద్దకూరపాడు నియోజవర్గ మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో గీతా మందిరము లో వ్యాస పౌర్ణమి పురస్కరించుకొని



ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు గీత సప్తాహం భక్తులచే భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఆధ్యాత్మిక గురువులు కవీశ్వరానంద స్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణ కోసమే గీతా సప్తాహం 24 గంటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ గ్రామంలో గీతా సప్తాహం జరుగుతుందో ఆ గ్రామంలో పాడి పరిశ్రమ ఆయురారోగ్యాలు అష్టసిద్ధులు వృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత ఉపాసకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాల బహూకరణ

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆదేశానుసారం అచ్చంపేట మండల తహసిల్దార్ వారి కార్యాలయం నందు అచ్చంపేట



మండల అభివృద్ధి కార్యాలయంలో మరియు అచ్చంపేట పీఏసీఎస్ సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాలును బహుకరించిన పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాటిబండ్ల బాపిరాజు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మండల నాయకులు వెనుగండ్ల కోటయ్య నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి నెల్లూరు వెంకటయ్య కొప్పురావూరు కోటేశ్వరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్పా సెంటర్ల మాటున నిలువు దోపిడీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఎటువంటి అనుమతులు లేకుండా అనాధికారికంగా నిర్వహిస్తున్న స్పా,సెలూన్ మసాజ్ పేరుతో దోపిడీ చేస్తున్నారు.చుట్టుపక్కల ఎటువంటి అవరోధాలు లేకుండా భవనం ఒకటి అద్దెకు తీసుకొని భూతల స్వర్గాన్ని తలదన్నేలా వసతులు కల్పించారు. మొదట స్పాలోకి వెళ్ళగానే అందులో జరిగే కార్యకలాపాలు చూసుకునేందుకు వీలుగా కష్టమర్లతో మాట్లాడేందుకు మేనేజరు, రిసెప్షనిస్ట్ ఉంటారు. వారు కస్టమర్లకు వారి వద్ద ఉన్న వివిధ రకాల సర్వీసులను వివరిస్తారు.ఈ విధంగా కస్టమర్ తనకు కావలసిన సర్వీసును ఎంపిక చేసుకున్న తరువాత,వారు ఎంపిక




చేసుకున్న సర్వీసు కు అనుగుణంగా రూములకు రూ. 3000 నుంచి రూ.5000 వేల వరకు వసూలు చేస్తున్నాట్లు సమాచారం కస్టమర్ కు కావలసిన సర్వీసును ఎంపిక చేసుకున్న తర్వాత మేనేజర్ అక్కడ తన వద్ద ఉన్న ఉద్యోగిని,కస్టమర్ తో రూములోకి పంపిస్తారు.రూమ్ లోపల కస్టమర్ కు కావలసిన సర్వీస్ చేసే సమయంలో కస్టమర్లను మాటల్లో దించి తన హావ భావాలు,డ్రెస్ కోడ్ తో రెచ్చగొట్టేలా చేస్తారు.స్పా ఉద్యోగి కస్టమర్ కు వివిధ రకాలైన లైంగిక సర్వీసులను చెప్పి వాటి ఖర్చుల కనుగుణంగా అదనంగా మరో ఐదు వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం.అయితే వినుకొండ పట్టణంలో భూతల స్వర్గాన్ని తలపించేలా స్పా, సెలూన్ వెలసింది.బయటకి వేరే కటింగ్ ఉన్న లోపల మాత్రం పాడు పనులను ప్రోత్సహిస్తున్నారు. అయితే మసాజ్ సెంటర్ల ముసుగులో హైటెక్ వెభిచార దందా కొనసాగుతోందని చాలా మందికి తెలుసు.వీటి మాయలో పడి ఎంతోమంది జేబులకు చిల్లులు పడుతుండగా ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయి. వీటి నియంత్రణకు పట్టణ పోలీసులు ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

## భూ కబ్జాపై కలెక్టర్‌కి ప్రజా సంఘాల ఫిర్యాదు




**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని తలారులపల్లి పంచాయితీ పరిధిలోని దాట్ల వారి పాలెం సర్వే నంబర్లు 646/4, లో 123-00ఎకరాలు,సర్వే నెంబర్ 682లో 54 ఎకరాలు మొత్తం 177 ఎకరాలకు పైగా ప్రభుత్వ పోరంబోకు భూములను వినుకొండకు చెందిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి అనే వ్యాపారి ఆక్రమించి చేపల చెరువులు, జామాయిల్ తోటలుగా మార్చి దానిమీద వచ్చే ఆదాయాన్ని లాభం పొందుతున్నాడు. ఏ పార్టీ అధికారంలో ఉన్న అధికార యంత్రాంగాన్ని మేనేజ్ చేయటం వెంకటేశ్వర రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య,గతంలో ఈ భూములుదాట్లవారిపాలెం గ్రామ దళితులు సాగు చేసుకుని జీవించేవాళ్లు, కరువు కాటకాల వలన ప్రతి సంవత్సరం ఈ ప్రాంతం వాళ్లు వలస వెళ్లటం సాధారణం ఆ సమయాన్ని ఉపయోగించుకున్న వెంకటేశ్వర్ రెడ్డి చాపల చెరువులు, జామాయుల తోటలు గా ఈ భూములు మార్చాడు, అంతే కాదు ప్రభుత్వ పథకాలు కూ కేటాయించిన నిధులు కూడా ముఖ్యంగా నీరు చెట్టు పనులు కూడా తను ఆక్రమించిన చెరువులోనే చేసిన ఘనత కూడా ఇతనికి దక్కింది, పది సంవత్సరాల నుండి ఈ భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని స్థానిక దళితులు ఆందోళన చేస్తున్న రు, ఆనాటి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 10-6- 2017 లో నూజెండ్ల మండల సర్వేయర్ ఈ భూములకు ఏ లాంటి పట్టాలు ఇవ్వలేదని, భూములు ఆక్రమణకు లోనయ్యాయని తన సర్వే రిపోర్ట్ లో తెలియజేశారు.కానీ నేటికీ వెంకటేశ్వర రెడ్డి మీద ఎలాంటి చర్యలు లేవు అందుచేత సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి, గ్రీవెన్స్ సెల్లులో అర్జీ ఇవ్వటం జరిగింది.కలెక్టర్ వెంకటేశ్వర రెడ్డి పై చర్యలు తీసుకుని చెరువులు, జామాయిల్ తోటలు స్వాధీనం చేసుకుని గ్రామ దళితులకు అప్పగించాలని కోరడమైనది, దీనిపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, షేక్ మస్తాన్వలి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ. కోట నాయక్, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, దాట్ల వారి పాలెం గ్రామానికి చెందిన గ్రామ దళితులు పాల్గొన్నారు.

## కొండ తిరణాలకు వైద్య స్టాళ్ళకై ఏర్పాట్లు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపిల ఐక్యవేదిక యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా విచ్చేసి భక్తుల కొరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, అన్ని జనరల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుగుతుంది అని యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ పాశం నాగ మల్లేశ్వర రావు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జున రావు,డాక్టర్ గోగినేని సాంబ శివరావు ప్రారంభిస్తారన్నారు. శిబిరంలో ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి వెంకటేశ్వర రెడ్డి, గౌరవ అధ్యక్షులు కె.బ్రహ్మానందం కార్యదర్శి ఎం.బ్రహ్మయ్య, కోశాధికారి షేక్ హుసేన్, ఉపాదక్షులు యం సాంబశివరావు, కె.నాగేశ్వర రావు, అధికార ప్రతినిధి పి రామలింగాచారి, గౌరవ సలహా దారుడు డిబి నారయణ, వినుకొండ మండల నాయకులు సి.హెచ్ నాగరాజు, నూజెండ్ల మండలం అధ్యక్షులు వీరాచారి, కార్యదర్శి యూ పేరయ్య, వివిధ గ్రామాల వైద్యులు పాల్గొని వైద్య సేవలు అబడిస్తారన్నారు.

## అధికారులకు సమీక్షసమావేశం

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ వో పీ ఆర్ డి ర వి కు ం వ ా ర్



అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి పాల్గొని ఓడిఎఫ్ ప్లస్ సర్వే, శానిటేషన్, సీజనల్ వ్యాధులు మొదలగు వాటిపై సమీక్షించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి "చౌట" జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ ఆర్యవైశ్య సంఘ నాయకులు చౌటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణ ఆర్య వైశ్య సంఘము ఆధ్వర్యంలో లలిత్ ఫర్నిచర్ వద్ద పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మద్ది వెంకటేశ్వరరావు సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలిపారు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీనివాసరావు సేవా తత్పరుడని వివాద రహితుడని కొనియాడారు భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్య వైశ్య సంఘ నాయకులు మరియు తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మద్ది వెంకటేశ్వరరావు,నోముల వెంకట రమణ, బచ్చు కొండలు,ఎమ్.వి.ఎల్ నరసింహారావు, పెద్దింటి వెంకటేశ్వర్లు,దివ్వెల శ్రీనివాసరావు,దేవరపల్లి కాశీ,అన్నం బాల సుబ్రమణ్యం, అన్నా సుమన్, కొత్తూరి విశ్వేశ్వరరావు, దేవతి



శివప్రసాద్, జింకా లోకేశ్వరరావు, దేసు శ్రీనివాసరావు,మోటమర్రి బ్రహ్మం,మారెళ్ల స్వామి, యక్కల సుబ్బారావు, కొప్పురావూరి నరసింహారావు, బచ్చు రామ సుబ్బారావు, తూనూగుంట్ల కాశీ, కాపుగంటి రమణ, కుంచనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాపాలే నీటి సరఫరాలో శాపాలయ్యాయి



## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలే తాగునీటి సరఫరా విషయంలో శాపాలై ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కీలకమైన తాగునీటి ప్రాజెక్టులను పడకేయించడం, కనీసం నీటి నాణ్యత పరీక్షల్ని పట్టించుకోక పోవడం వల్లనే ఇప్పుడు సమస్యలు ఒక్కొక్కటే వెలుగులోకి వస్తున్నాయన్నారు. చిలకలూరిపేట పట్టణం ఎన్టీఆర్ సుజల పథకం, పట్టణానికి తాగునీరు అందించే పాత చెరువు, కొత్త చెరువును సోమవారం ఆయన పరిశీలించారు. చెరువుల్లో జలాలు రోజురోజుకు తగ్గుముఖం పడుతుండడం, ఉన్న అరా కొరా నీరు కాస్త రంగుమారి కలుషితంగా ఉండడంతో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీరు 23 రోజుల లోపు అవసరాలకే సరిపో తాయని, అంతలోపు ప్రత్యామ్నా యాలు కూడా అన్వేషించాలన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.6 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ సుజల పథకాన్ని వైసీపీ నిర్వీర్యం చేయడం వల్లనే ఇలాంటి దుస్థితి దాపురించిందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలో 25 అవుట్‌లెట్ పాయింట్లు పెట్టి పట్టణంలో పేదలకు రూ.2కే 20 లీటర్ల సురక్షిత నీటిని సరఫరా చేసే ప్లాంట్‌ను ఐదేళ్లుగా పాడుబెట్టారని మండిపడ్డారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే పనిచేయడం కూడా మొదలు పెట్టిన ప్లాంట్‌ను మూలన పడేయడం దారుణం కాదా అని ప్రశ్నించారు. ఆ ప్లాంట్ దుస్థితి చూడలేక మధ్యలో రూ.20 లక్షలు పెట్టి మరమ్మతులు చేయించి వాడుక లోకి తెస్తామన్నా అడ్డుకున్నారని మండిపడ్డారు. అడ్డుకో వడమే కాక పోలీసుల దౌర్జన్యంతో పాటు తమ పార్టీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, ఆ కేసు ఇప్పటికీ ఉందన్నారు. నరసరావుపేట వెళ్లి బెయిల్ తెచ్చుకోవాల్సిన దుస్థితి ఆనాడు సృష్టించారన్నారు. అన్ని దుర్మార్గాలకు అవినీతి మంత్రి ఒడిగట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలు, వైఫల్యం కారణంగా చిలకలూరిపేట ప్రజలకు మరో 45 రోజులు నీటి కష్టాలు తప్పవని.. ఉన్నంతలో మెరుగైన నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ప్లాంట్‌కు రూ.15 లక్షలతో మరమ్మతులు చేయించి 15 రోజుల్లో అందు బాటులోకి తెస్తామని రూ.2కే 20 లీటర్ల సురక్షితమైన మంచినీటిని అందిస్తామన్నారు ప్రత్తి పాటి. చెరువు నీటి విషయమై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడా మన్నారు. సాగర్ కుడికాల్వ ద్వారా 5 టీఎంసీలు విడుదల చేసి ముందు తాగునీటికి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. చిలకలూరిపేట, వినుకొండతోపాటు నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సరఫరా చేయాలని కోరామన్నారు. చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమృత్ పథకాన్ని పూర్తిచేస్తే చిలకలూరిపేటకు శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. నాటి అవినీతి మంత్రి విడదల రజ నీకి 6నెలల ముందు చెరువుకు నీళ్లు పెట్టడం కూడా చేతకాలేదన్నారు. నాటి అశ్రద్ధ, అలసత్వం కారణంగానే స్థానికులకు మంచినీళ్లు లేవు, పారిశుధ్యం, చివరకు వీధిదీపాలు లేకుండా పోయాయన్నారు. మంత్రిగా ఉండి ఇంత ఘోరంగా వైఫల్యం చెందినటువంటి అసమర్థ అవినీతి మంత్రి అని ఎద్దేవా చేశారు. పారి పోయిన వారి గురించి మాట్లాడటం కూడా వృథా అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు మొదటి నెల రోజుల పాలన సూపర్ హిట్ అన్న ప్రత్తిపాటి మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో దానికి అనుగుణంగా అమలు చేస్తారన్నారు. ప్రతిపక్షాలు చెప్పినట్లు చెప్పిన మాటకు భిన్నంగా ఉండే అవకాశం లేదన్నారు. దశలవారీగా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని తెలిపారు. 11 స్థానాలకు పరిమితమైన వారిని శాశ్వతంగా కనుమరుగయ్యే విధంగా ఇచ్చిన మాట మీద నిలబడి అమలు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఉంటుందన్నారు.

## పల్లెలు ప్రగతి బాట పట్టేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** 'గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారని, అటువంటి గ్రామాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశ్వసిస్తున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని వివరించారు. రానున్న రోజుల్లో గ్రామాల రూపురేఖలే మారిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించి, అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇచ్చి, ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు కలిసి పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించటానికి డిప్యూటీ సీఎం చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

## ఘనంగా కేశన శంకర్ రావు జన్మదిన వేడుకలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని షాదీ ఖానా లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, రాష్ట్ర కళామండలి అధ్యక్షులు ముప్పెన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు యామా మురళి, పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొండలు, సయ్యద్ ఖాసిం సైదా, పట్టణ అధ్యక్షులు యడవల్లి కొండలు, ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాసరావు, దీకొండ వెంకటస్వామి, రాంబాబు, కర్పూరపు వెంకటేష్, చింతల అజయ్ కుమార్, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు విరాళం

**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** గంగినేని పద్మా చంద్రశేఖర్ మరియు బోడపాటి భాస్కర్ ఇరువురు పదివేల రూపాయల విలువగల వస్తువులు మండలంలోని కంభంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు అందించడం జరిగింది.అలాగే రిటైర్డ్ హెడ్ మాస్టర్ జి. నాగేంద్రుడు విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్సిల్లో మొదలైన వస్తువులు అందించడం జరిగింది. పాఠశాలకు సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ మా పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి కార్యకర్తను ఆదుకుంటానన్న యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని వల్లెల గార్డెన్స్ నందు పట్టణానికి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు యరపతినేని నిఖిల్, పార్టీ సీనియర్ నాయకులు వున్నం నాగమల్లేశ్వర రావు, మరియు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో వున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మరియు మహిళలు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తి గత ఆరోపణలూ చేశారన్నారు. ఇబ్బందులు ఎదుర్కున్న ప్రజలు కసితో రాష్ట్రంలో, నియోజక వర్గంలో అత్యధిక మెజార్టీతో, అత్యధిక సీట్లతో గెలిపించారన్నారు. కూటమి అధికారంలోకి రావడానికి కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలో రెండవ స్థానం గురజాలదేనన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో రాష్ట్రంలో మూడవ స్థానం గురజాలదేనన్నారు. వైసిపి పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, అదే కసితో భారీ మెజార్టీ తో గెలిపించారాన్నారు. వైసిపి పాలనలో అరాచకం రాజ్యమేలింది, మనం ఆలా కాకుండా ప్రజలు ఇచ్చిన గెలుపును బాధ్యతగా తీసుకొని, సమస్యలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. అఖండ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. టిడిపి అంటే పార్టీ కాదని ఒక కుటుంబమని తెలిపారు.

## మోడీ పాలనలో ప్రతి దినం రాజ్యాంగ హత్యా దినమే

### రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యా దినంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రకటించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ తీవ్రంగా విమర్శించారు. మోడీ 10 సంవత్సరాల పాలనా కాలంలో ప్రతి దినం రాజ్యాంగ హత్యా దినమే అయినప్పుడు జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యాదినంగా ప్రత్యేకంగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగం యొక్క విశిష్టతను చాటి చెప్పడం, రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను పెంపొందించడం కోసం ప్రయత్నిస్తుంటే తట్టుకోలేక భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ విధమైన కుట్ర పన్నారని ఆరోపించారు. దేశ ప్రజలు 10 సంవత్సరాల మోడీ పాలనా కాలంలో ప్రతిరోజు చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పనులను గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, పాలకులు దురాలోచనలు మానుకొని జూన్ 25 ప్రకటించిన కార్యక్రమాన్ని రద్దు చేసుకొని, పొరబాటు సరిదిద్దుకోవాలి అని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రత్తిపాటి ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమగ్రాభివృద్ధి

## టీడీపీ యువనాయకులు సింగ్ అజిత్ కుమార్



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిరంకుశ, ప్రజా కంటక పాలన ముగిసి కూటమి ఆధ్వర్యంలో ప్రజాపాలన శకం మొదలైందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అయిదు హామీల అమలు చేయడంపై అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందని టీడీపీ యువనాయకులు, అజిత్ ఫౌండేషన్ చైర్మన్ సింగ్ అజిత్‌కుమార్ చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు, పింఛన్ల మొత్తం రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగా డీఎస్సీ ప్రకటన, నైపుణ్య గణన కార్యక్రమాలు ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేయనున్నాని వెల్లడించారు. ప్రజా తీర్పు చరిత్రాత్మకమని, కూటమి ప్రభుత్వం ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట సమగ్రాభివృద్ధి చెందనుందని సింగ్ అజిత్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చిలకలూరిపేటలో అభివృద్ధి శూన్యమని, ఎన్నికలకు ముందే చిలకలూరిపేట నుంచి గెలిచిన ఎమ్మెల్యే పరారయ్యారని వెల్లడించారు. చిలకలూరిపేట మోటారు కార్మికులకు ఆటోనగర్, గ్రామాల్లో, పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, కొండవీడు అభివృద్ధి, రైతులకు సాగునీరు, ఎత్తిపోతల పథకాల మరమత్తులు ఇలా అనేక అంశాలపై ప్రత్తిపాటి దృష్టి సారించనున్నారని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వానికి ముందు చిలకలూరి పేటలో అభివృద్ధికి బాటలు వేసిన ప్రత్తి పాటి, తన మార్కు పాలనతో ప్రజల హృదయాల్లో నిలిచి పోతారని పేర్కొన్నారు. చిలకలూరిపేట ప్రాంత ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి మాజీ మంత్రి, ప్రత్తిపాటి పుల్లారావు తిరిగి గెలుపొందటంతో అభివృద్ధి శరవేగంగా పరుగులు తీయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 75 త్యాళ్లూరు హైస్కూల్‌కు పోడియం బహూకరణ



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు మండల పరిధి 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం 75త్యాళ్ళూ రుకు చెందిన శ్రీ షిరిడి సాయి కిసాన్ సేవా కేంద్రం అధినేత మరియు పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ములకా రాజశేఖర రెడ్డి పోడియంను బాహూకరించారు.భవిష్యత్ లో పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దాతకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు: తహసిల్దార్ సూర్యనారాయణ సింగ్




**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు అందినట్లు తహసిల్దార్ సూర్యనారాయణ సింగ్ తెలిపారు. రెవెన్యూ-2, మున్సిపాలిటీ - 1, పోలీసు-1, ఇరిగేషన్-1 మొత్తం 5 అర్జీ లు అందినట్లు పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి ఆయా శాఖలకు పంపి సత్వర పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దృష్టికి పశ్చిమ నియోజకవర్గ సమస్యలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి, తాను అనేక డివిజన్ లలో పర్యటించి ప్రజాసమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆశించిన ఫలితాలు రావటం లేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని పశ్చిమ, తూర్పు, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసిర్, బూర్ల రామాంజనేయులు కలిశారు. కలెక్టర్ నాగలక్ష్మి దృష్టికి నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీసుకెళ్లారు. నియోజకవర్గములో రోడ్లు, డ్రైన్లు మరియు కల్వర్టు మరమ్మత్తుల సమస్య ఉన్నదని ప్రధానంగా పీకలవాగుకు మీద కల్వర్టులు దెబ్బతిని ప్రమాదకరంగా తయారయ్యని, గతంలో ఈ పీకల వాగులో పడి ఓ బాలుడు కూడా కొట్టుకొని పోయాడని వెంటనే పీకలవాగు మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజి వ్యవస్థ, రోడ్ల ప్యాచీవర్కులు నిర్వహించాలని, చెత్త తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అదే విధముగా నగరంలో కుక్కల బెడద అధికంగా ఉన్నదని, ఇవి ప్రజల మీద దాడులకు పాల్పడుతున్నాయని వెంటనే కుక్కల బెడదను అరికట్టాలని, వీటన్నటి పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలెక్టర్ దృష్టికి తీసుకొనివెళ్ళారు.

## జగన్నాథుని రథయాత్రలో పాల్గొనటం అదృష్టం: ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు ఇస్కాన్ దేవస్థానం వారి ఆహ్వానం మేరకు హిందూ కాలేజీ వద్ద నుంచి మొదల య్యిన జగన్నాధుని రథయాత్రలో పాల్గొన్న గుం టూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి గళ్ళా మాధవి. గళ్ళా మాధవి మాట్లాడుతూ... జగన్నాథుడి వద్దకు మనం వెళ్లలేకపోయినా, ఆ స్వామి భక్తుల వద్దకు రావడం,ఈ రథయాత్రలో పాల్గొనడం తన అదృష్టమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

**ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రజలు వివిధ సమస్యలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలుస్తున్నారు. వీటి పరిష్కారానికి ఖచ్చితముగా కృషి చేసి వారికి అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యలయంలో ప్రజల నుండి ఆమె వినతులు స్వీకరించారు.ఈ సందర్భముగా ప్రజలు నుండి వినతులు స్వీకరించి, కొన్నిటికి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడే పరిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ,గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్రంలో ఉన్న వెటర్నరీ పోస్టుల భర్తీ చేయాలని,దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధముగా సయ్యద్ కాషిఫా అనే బాలిక శాశ్వత అంగవైకల్యంతో బాధపడుతూ, మంచానికే పరిమితం అయ్యిందని తమకు కుమార్తెకు పెన్షన్ ను ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా త్వరలోనే పెన్షన్ మంజూరుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు.


సూర్య విలేకరులు కావలెను..

**ఉత్సాహవంతులైన యువతకు "నేటిదినపత్రిక సూర్య" ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.**

కావాల్సిన సెంటర్లు..

**మాచెర్ల నియోజక వర్గం:** మాచర్ల RC ఇంఛార్జి,వెల్దుర్తి,దుర్గి, విజయపురిసౌత్.
**గురజాల నియోజకవర్గం:** పిడుగురాళ్ల RC, గురజాల, దాచేపల్లి, మాచవరం
**వినుకొండ నియోజక వర్గం:** వినుకొండ టౌన్, ఈపూరు, బొల్లాపల్లి.
**సత్తెనపల్లి నియోజకవర్గం:** సత్తెనపల్లిటౌన్, రాజుపాలెం, నేకరికళ్లు, ముప్పాళ్ళ.
**పెదకూరపాడు నియోజక వర్గం:** పెదకూరపాడు, అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట.
**నరసరావుపేట నియోజకవర్గం:** నరసరావుపేట RC, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్,రొంపిచర్ల.

**ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి.. 9394423456**


# హరిత విప్లవాన్ని సాధించిన మహనీయుడు కేఎల్ రావు

**ప్రముఖ ఇంజనీర్ పద్మభూషణ్ కె.యల్.రావు 122వ జయంతి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మాజీ కేంద్ర మంత్రి , ప్రముఖ ఇంజనీర్, పద్మభూషణ్ డాక్టర్ కె.ఎల్. రావు 122వ జయంతి గుంటూరులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి నేతృత్వంలో జరిగిన 122వ జయంతి సభలో మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, శాసనమండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు, మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ తదితరులు ప్రసంగించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ డాక్టర్ కె.యల్.రావు భారతదేశంలో నాగార్జునసాగర్, శ్రీశైలం, తుంగభద్ర, హీరాకుడ్,కోసీ, చంబల్, ఫరక్క లాంటి ఆనకట్టలను నిర్మించి హరిత విప్లవాన్ని సాధించిన మహనీయులని కొనియాడారు. 1962 నుండి 1977 వరకు విజయవాడ లోక్ సభ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా కృషిచేసి ఆదర్శనీయమైన నేతగా గుర్తింపు పొందినారన్నారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ విజయవాడలో దర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం కె.ఎల్. రావు గారి మేధా సంపత్తికి నిదర్శనమన్నారు. కె. యల్.రావు రచించిన ఇండియా వాటర్ వెల్త్ పుస్తకం ఇంజనీర్లకు ప్రామాణిక గ్రంథం గా వుందన్నారు. శాసనమండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ 1963 లోనే డాక్టర్ కె.ఎల్. రావు సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మభూషణ్ గౌరవాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు శ్రీధర్, మానవత పూర్వ కార్యదర్శి ఎ. రమణ బాబు, మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, ఉప్పల సాంబశివరావు, టి. వి. సాయిరాం, జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, పి. శేషుబాబు తదితరులు ప్రసంగించారు.

# పెమ్మసాని జోక్యంతో రద్దయిన రైళ్ల పునరుద్ధరణ

**కేంద్ర సహాయ మంత్రి ఆదేశాలకు స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే**
**గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు రైళ్ల పునరుద్ధరణ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** రైల్వే ప్రయాణికుల ఇక్కట్లను గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఒక్క లేఖతో పరిష్కరించారు. గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా ప్రయాణించే రెండు రైళ్ల రాకపోకల రద్దును రైల్వే అధికారులతో మాట్లాడి తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చేశారు. వివరాల్లోకి వెళితే.. నూతన రైల్వే లైన్ నిర్మాణం, రైల్వే సిగ్నలింగ్ ఆధునీకరణ నేపథ్యంలో ఇటీవలే 25 ప్యాసింజర్ ఎక్స్ ప్రెస్ రైళ్ళను రద్దు చేస్తున్నట్లుగా రైల్వే శాఖ ఇటీవల ప్రకటించింది. అందులో భాగంగా గూడూరు-విజయవాడ, విజయవాడ - గూడూరు మీదుగా రాకపోకలు సాగించే రెండు రైళ్ళను కూడా దక్షిణ మధ్య రైల్వే అధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. దీంతో ఒంగోలు-బాపట్ల-తెనాలి మీదుగా విజయవాడకు నిత్యం ప్రయాణించే కార్మికులు, ఉద్యోగస్తులు, వ్యాపారులు ఇబ్బందులకు గురవుతు న్నారు. ప్రయాణికుల ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు కేంద్ర సహాయ మంత్రి గారు సోమవారం నాడు లేఖ రాశారు. డాక్టర్ పెమ్మసాని గారి జోక్యంతో రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తక్షణమే స్పందించారు. విజయవాడ-గూడూరు, గూడూరు- విజయవాడ మార్గం గుండా ప్రయాణించే 12734, 12733 రైళ్ళను పునరుద్ధరిస్తూ సోమవారం సాయంత్రానికి ఆదేశాలు జారీ చేశారు. రైళ్ల రద్దుతో స్తంభించిన ప్రయాణాలు ఈ ఆదేశాలతో మళ్లీ ముందు కు కదలడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల ఇక్కట్లపై స్పందించిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## స్మశానవాటికల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదేశం**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** స్మశానవటికల్లో చెట్లు బాగా పెరిగి ఉన్నాయని రోడ్లు సరిగ్గా లేవని విద్యుత్ దీపాలు కూడా కొరత ఉండి అని నీటి సౌకర్యం కూడా తగిన స్థాయిలో లేవని వెంటనే సౌకర్యాలు మెరుగుపరచాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం ఉదయం 7 గంటలకే ఆనందపేటలోని ముస్లిం ఖాభరస్తాను సంగడి గుంటలోని హిందూ స్మశానవాటికను సందర్శించారు. మునిసిపల్ ఇంజనీరింగ్, శానిటేషన్, విద్యుత్ శాఖల అధికారులతో స్మశాన వాటికల్లో చేయవలసిన పనులు ఎస్టిమేషానలను తయారుచేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. స్మశాన వాటికల కమిటీలు సక్రమంగా పనిచేయాలని, సమస్యలు ఎప్పటికప్పుడు తన ద్రుష్టి కి తీసుకొనిరావాలని ఎమ్మెల్యే నసీర్ గారు అన్నారు. హిందూ స్మశానవటికల్లో పందులు పెంచడం, గేటు బయట చెత్త ఎక్కువగా పేరుకొని ఉండటాన్ని గమనించి శానిటేషన్ ఇన్స్పెక్టర్ ను ఎమ్మెల్యే నసీర్ గారు మందలించారు. ఇకపై ఇలా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే నసీర్ గారితో పాటు మునిసిపల్ అధికారులు, తూర్పు నియోజకవర్గం లోని ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిస్టీ, జమీర్, 12వ ప్రెసిడెంట్ సలీం, హాఫిజ్, ఆంజనేయ ప్రసాద్, కరిముల్లా, అన్వార్, మీరవల్లి, కాలం, రఫీ, చౌదరి శీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యూపీహెచ్సీని పరిశీలించిన కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర..




**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీని సోమవారం భారత ప్రభుత్వ ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర పరిశీలించారు. రాష్ట్రంలో ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందిన హెల్త్ సెంటర్లో నాణ్యతా ప్రమాణాలు ఏ విధంగా అమలు చేస్తున్నారని పరిశీలనలో భాగంగా రాష్ట్రంలో తొలి ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందిన ఇందిరానగర్ యూపీహెచ్సీని ఆయన సందర్శించి నాణ్యతా ప్రమాణాలు అమలను పరిశీలించారు. స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, హెల్త్ సెంటర్ సిబ్బందిని ఆయన అభినందించారు.

**హెల్త్ సెంటర్స్ మెడికల్ ఆఫీసర్లకు డాక్టర్ అనూష స్ఫూర్తిదాయకం: డిఎంహెచ్వో**

డిఎంహెచ్వో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ హెల్త్ సెంటర్స్ కు ఇప్పటికి 31 సర్టిఫికెట్స్ వచ్చాయన్నారు. జిల్లాలోని యూపీహెచ్సీ, పిహెచ్సి సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తే జిల్లాలోని అన్ని హెల్త్ సెంటర్లో ఎన్క్వాస్ సర్టిఫికెట్ సాధించవచ్చున్నారు. రాష్ట్రంలో తొలి హెల్త్ సెంటర్ గా ఇందిరా నగర్ యూపీహెచ్సి ఎన్క్వాస్ సర్టిఫికెట్ సాధించి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్, నేషనల్ హెల్త్ మిషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, డిపిఎంఓ డాక్టర్ రత్నం మన్మోహన్, డిపిఓ సైమన్, స్టేట్ కన్సల్టెంట్ వేణు, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఏ శ్రీమన్నారాయణ, హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి డైరెక్ట్ రిక్రూట్మెంట్ విఆర్వో ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసన్న కుమార్ హర్షం.



**గుంటూరు మేజర్ న్యూస్:** జిపియస్ గెజిట్ ను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన సియం చంద్రబాబుకి కృతజ్ఞతలు. సిపియస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలి. రెవెన్యూ శాఖ లో విఆర్ఎ, ప్రమోటీ విఆర్వో లు, అటెండర్,జెఎలు ప్రమోషన్ లు పొందుతున్నారు. కానీ రెవెన్యూ శాఖ లో అన్నీ ఉన్నత విద్యార్హతలు 23 లక్షల మంది పోటీ పరీక్ష లో కేవలం 2000 పోస్ట్ ల లో ప్రతిభ కలిగి ఉన్నా గత పుష్కర కాలం 12 సం.లుగా ఒక్క ప్రమోషన్ కూడా రాని ఏకైక ఉద్యోగి ఏపీపీఎస్సీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్- వ్రాత పోటీ పరీక్ష ప్రతిభ తో డియస్సీ ద్వారా మెంట్ ఫర్ గ్రూప్-4 సర్వీసెస్(గ్రూప్ 4 సర్వీసెస్ అర్థం-జూనియర్ అసిస్టెంట్) గా ఎంపికై జూనియర్ అసిస్టెంట్ పే స్కేలు పొందుచున్న 2012,2014 బ్యాచ్ కు చెందిన 1816 మంది విఆర్వో లకు తక్షణమే ఒన్ టైం సెటిల్మెంట్ కింద సీనియర్ అసిస్టెంట్ లు/మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లుగా ప్రమోషన్ లు ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# విజయవాడలో అమ్జద్ హబీబ్ ప్రీమియం సలోన్

## ప్రారంభించిన బుల్లితెర నటి వర్ష



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో తన రెండవ అమ్జద్ హబీబ్ ప్రీమియం సలోన్ ప్రారంభం ప్రసిద్ధ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్. అమ్జద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడైన అమ్జద్ హబీబ్, ఆంధ్రప్రదేశ్‌లో అమ్జద్ హబీబ్ ప్రీమియం సలోన్స్ ను విజయవాడ గురున్నాక్ కాలనీలో సినీనటి జబర్దస్త్ వర్ష, అమ్జద్ హబీబ్, విజయవాడ ఎమ్.ఎల్.ఏ గద్దె రామ్మోహన్, మహేష్, షహబుద్దిన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ దేశంలోనే అమరావతి ఒక అత్యంత ప్రతిష్టాత్మక నగరంగా మారనుందని, ముంబై ఢిల్లీ బెంగళూరు నగరాలకు దీటుగా అమరావతిని సీఎం చంద్రబాబు తీర్చిదిద్దానున్నారని ఉన్నా రని ఆయన తెలియజేశారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు అమరావతిలో లభిస్తాయి అని అన్నారు. అనంతరం నటి వర్ష మాట్లాడుతూ మన ఆత్మవిశ్వాసమే మన అందాన్ని పెచ్చుతుంది అని అన్నారు. అమ్జద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మా ఈ బ్రాండ్ తీసుకురావడం చాల సంతోషంగా ఉంది అని హైదరాబాద్ లో చంచలు గూడ జైల్లో ఖైదీలకు ట్రైనింగ్ ఇస్తున్నా అని, తెలిపారు. 16 సంవత్సరాల పాటు డా. ఏపీజే. అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్, అనేక బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ అని బ్రాండ్ మన తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాన్ హౌస్ రోడ్ లెవెల్‌కి పెంచండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ యించార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రాజ్ భవన్ ప్రాంతం, విజయ టాకీస్, ఏలూరు రోడ్డు, 27వ డివిజన్, 28వ డివిజన్ బిఆర్టిఎస్ భాను నగర్, 29వ డివిజన్ పప్పుల మిల్ సెంటర్, 49వ డివిజన్ ఫైజర్ పేట పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా రాజభవన్ ప్రాంతంలో గల రోడ్డుపైనున్న మాన్ హోల్, రోడ్డు లెవెల్ కంటే తక్కువగా ఉండటం వలన వర్షపు నీటి నిలువలు యుజిడి మాన్హోల్ పైన నిలిచి ఉండటం గమనించి, దాని రోడ్ లెవెల్‌కి పెంచి సమస్యను పరిష్కరించవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా అన్ని సర్కిల్లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాళ్ళ పరిధిలో ఉన్న ఇటువంటి సమస్యలను వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి విజయ టాకీస్ సిగ్నల్ వద్దా పొంగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగును గమనించి వెంటనే దీని పరిష్కరించాలని, వాటర్ పైప్లైన్ లిక్ లు ఎక్కడున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2 ఏలూరు రోడ్డు మొత్తం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 27, 28, 29 డివిజన్లో పర్యటించి పారిశుద్ధ నిర్వహణ, 49వ డివిజన్, ఫ్రైజర్ పేట పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ని పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# పేకాటలు మట్టితవ్వకాలు ఎమ్మెల్యేకి కనబడవా?

## చట్టబద్ధత, నీతివంతమైన పాలన అంటే ఇదేనా?

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో యధేచ్చగా పేకాటలు, కోడిపందాలు, మట్టితవ్వకాలు జరుగుతున్నా చట్టబద్ధత, నీతివంతమైన పాలన అంటూ నీతులు వల్లించడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కి హితవు పలికారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కలెక్టర్ల సమీక్ష సమావేశాల్లో అధికారులు చట్టబద్ధంగా నీతులు వల్లించే శాసనసభ్యులు బుద్ధప్రసాద్‌కు మండలాలుగా పంచుకుని జనసేన,టీడీపీ నేతలు చేస్తున్న అక్రమ మట్టిదందా, జూదాలు కనబడటం లేదా అని ఎద్దేవా చేశారు. నాగాయతిప్పలో స్కూల్ ప్రాంగణం మెరక తోలేందుకు మట్టి తోలితే అడ్డుకున్న బుద్ధప్రసాద్‌కు నేడు యధేచ్ఛగా సాగుతున్న మట్టి అమ్మకాలకు ఏమని సమాధానం చెబుతారని రమేష్ బాబు ప్రశ్నించారు. మూడు సంవత్సరాల క్రితం సుప్రీం కోర్టులో క్లోజ్ చేసిన కేసుని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై అక్రమంగా తిరగదోడి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. మాట్లాడితే పోలవరం నాశనం చేశారని చెబుతున్నారని పోలవరంకు మీరు చేసిందేమిటో, వైఎస్ జగన్మోహన్రెడ్డి చేసిందేమిటో ప్రజలకు తెలుసన్నారు. చంద్రబాబు పాలనలో పోలవరం ఏటీఎంగా మారిందని, ధనయజ్ఞమని చెప్పిన జనసేన, బీజేపీ నేతలు నేడు కూటమితో అంటకాగుతున్నారని చెప్పారు. చంద్రబాబు ఎక్కితే వానలుండవు, ప్రాజెక్టులు నిండవు అనే నానుడు ఉందని, నేడు అదే నిజమవుతుందని సింహాద్రి తెలిపారు. సాగునీరుకు ప్రధాన ఆధారమైన శ్రీశైలం, నాగార్జున సాగర్ని వదిలేసి మొక్కుబడిగా పట్టిసీమ నుంచి నాలుగు మోటార్లు ఆడించి నీరు విడుదల చేస్తే ఎవరికి సరిపోతాయని, ఇది ఖచ్చితంగా రైతులను మోసగించడమే అన్నారు. మేము అధికారంలోకి వస్తే అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తామని చెప్పిన మహాకూటమి నేడు ఖాళీ ఖజానా అప్పచెప్పారని చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు. 2019లో మీరు ఖాళీ ఖజానా అప్పజెప్పలేదా అని సింహాద్రి ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని చేస్తానని చెప్పిన వాటికి జీవోలో స్పష్టంగా చెప్పాలని రమేష్ బాబు డిమాండ్ చేశారు. రైతు భరోసా, తల్లికి వందనం, మహిళలకు రూ. 18వేలుతో పాటు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని సింహాద్రి రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. దివిసీమలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేసింది బుద్ధప్రసాదే అని, డెల్టా ఆధునీకరణలో రూ. 165 కోట్లు మంజూరైతే అవుట్ ఫాల్ స్లూయిస్లు నిర్మించకుండా రైతులు ఈ పరిస్థితి రావడానికి కారణం ఎవరో అందరికీ తెలుసన్నారు. అవసరం అయితే డెల్టా పనులపై సీబీఐ విచారణ చేసుకోవాలని ఎప్పుడూ చెప్పే బుద్ధప్రసాద్ అధికారంలో ఉన్నది మీరే కనుక నువ్వే సీబీఐ విచారణ వేసుకోవాలని రమేష్బాబు హితవు పలికారు. 5 మెడికల్ కళాశాలు తీసుకొచ్చి, ప్రభుత్వ స్కూల్స్ డెవలప్ చేస్తే నాశనం చేశారని కూటమి ప్రభుత్వం విష ప్రచారంచేస్తున్నారని, దమ్ముంటే మీరు అభివృద్ధి చేసి చూపించండి అని సింహాద్రి రమేష్ బాబు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ నియోకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృధ్వీరాజ్, కో–ఆప్షన్ సభ్యుడు నజీర్ భాషా, చింతలపూడి బాలు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలు పరిష్కారం కోసం

# పార్లమెంట్లో గళం వినిపిస్తా

## రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా

## డిప్యూటీ సీఎం చేతులమీదుగా సత్కారం పొందడం సంతోషం

## ఎంపీ వల్లభనేని బాలశౌరి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ నుంచి గెలుపొందిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిని జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సత్కరించారు. ఈ సంద ర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సత్కారం పొందడం సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పార్లమెంట్లో తమ గళం వినిపిస్తామని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా అన్నారు. మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్క్, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో పోర్ట్ కనెక్టివిటీ జాతీయ రహదారుల నిర్మాణం వంటి అనేక అంశాలపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

## జక్కంపూడి వాసులకు ట్యాంకర్లతో నీటి సరఫర

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ.మహేష్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేఎల్ రావు హెడ్ వాటర్ వర్క్స్ నుండి జక్కంపూడి వెళ్ళు నీటి సరఫరా పైప్ లైన్లు మరమ్మతులు ఉండటం వలన జక్కంపూడి వాసులకు రెండు రోజుల వరకు మంచినీటి సరఫరా ఉండదని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మంచినీటి ట్యాంకర్లతో నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. పైప్లైన్లు మరమతులు జరిగేంతవరకు ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

## ఏడీఐఏ అనుబంధ సంస్థ ద్వారా పర్పుల్ గ్రూపునకు రూ.వెయ్యి కోట్ల ఫండింగ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ ఓమ్ని చానెల్ బ్యూటీ ప్లాట్ ఫారమ్‌లలో ఒకటైన పర్పుల్ గ్రూప్, ఇతర పెట్టుబడిదారుల భాగస్వామ్యంతో పాటు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ద్వారా ఒక వెయ్యి కోట్ల రూపాయల వరకు నిధులను సేకరిస్తున్నట్లు ప్రకటించింది. ఇది ప్రాథమిక, ద్వితీయ షేర్ల కలయికను కలిగి ఉంటుంది. వ్యూహాత్మకంగా తన ఆఫ్‌లైన్ ఉనికిని విస్తరిస్తూ, పర్పుల్ గ్రూప్ తన ఆరు డైరెక్ట్ టు కన్స్యూమర్ ప్రైవేట్ బ్రాండ్‌లను రిటైల్ చేస్తుంది. వీటిలో ఫేసెస్ కెనడా, ఆల్ఫ్స్ గుడ్‌నెస్, గుడ్ వైబ్స్, కార్మేసి, డెర్మ్‌డాక్, నై బేలు బహుళ టచ్ పాయింట్‌లలో ఉన్నాయి. బ్రాండ్ భారతదేశంలో 1500కు పైగా సహాయక, 40 వేలకు పైగా టచ్ పాయింట్‌లను కలిగి ఉంది.

## బ్రావియా థియేటర్ బార్ 8, బార్ 9 సౌండ్‌బార్‌లతో ఇంట్లోనే సినిమా అనుభవం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** సోనీ ఇండియా తమ సరికొత్త బ్రావియా థియేటర్ బార్ 8, బ్రావియా థియేటర్ బార్ 9లను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ అత్యాధునిక సౌండ్‌బార్‌లు ఆడియో, దృశ్య సాంకేతికతలలో సోనీ నైపుణ్యాన్ని మిళితం చేసి ఇంట్లో అసమానమైన సినిమాటిక్ అను భూతిని అందించేలా రూపొందించబడ్డాయి. సోనీ యొక్క నూతన బ్రావియా థియేటర్ బార్‌లు ఇంటి వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొం దించబడ్డాయి. పెద్ద స్క్రీన్‌లోని మ్యాజిక్‌ను మీ గదిలో సౌకర్యవంతంగా తీసు కువస్తుంది. స్ట్రీమింగ్ సేవల విస్తరణ, హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ పెరుగు తున్న ధోరణితో, 11 స్పీకర్ యూనిట్‌లతో కూడిన బ్రావియా థియేటర్ బార్ 8, 13 స్పీకర్ యూనిట్‌లతో కూడిన బార్ 9, అసాధారణమైన శబ్ద నాణ్యత, అత్యాధునికత సాంకేతికతతో మీ సినిమా రాత్రులను మార్చడానికి సెట్ చేయబడ్డాయి.



## అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారానే కాకుండా జిల్లా మండల స్థాయిలో ప్రతి రోజు గ్రీవెన్స్ ద్వారా ప్రజా సమస్యల అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి సోమవారం జిల్లా మండల




స్థాయి అధికారులతో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్, శానిటేషన్, త్రాగు నీరు, సీజనల్ వ్యాధుల పై జిల్లా కలెక్టర్ సృజన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా జిల్లా స్థాయి అధికారులు, ఎంపిడివోలు, తహశీల్దార్లు ప్రధాన కార్యాలయం విడచి వెళ్లరాదన్నారు. సెలవు రోజుల్లో కూడా తప్పనిసరి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలకు సరైన ఎండార్స్ మెంట్ ఉండాలన్నారు. సమర్పించిన అర్జీ పరిష్కారం కాలేదనే ఫిర్యాదు రాకూడదని దీనిపై పూర్తీ స్థాయిలో అర్జీని పరిశీలించడం జరుగుతుందన్నారు. సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ తో పాటు ప్రతి రోజు జిల్లా మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించేలా సిస్టమ్, ప్రింటర్, బ్యానర్ ఏర్పాటు చేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖలకు చెందిన ఫైల్స్ ఈ ఆఫీస్ ద్వారానే నిర్వహణ జరుగుతుందని ఫిజికల్ గా ఫైల్స్ ను పరిష్కరించడం జరగదన్నారు. ప్రతి సోమవారం ఫైల్స్ పరిష్కారంపై సమీక్షించడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున కాల్వ గట్ల పటిష్టతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వాగులు పొంగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు ప్రబల కుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించేలా పంచాయితీరాజ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం శానిటేషన్ పై సమీక్షిస్తానన్నారు. కలెక్టరేట్ లో ప్రాజెక్ట్ మోనిటరింగ్ యూనిట్ (పిఎంయు) ఏర్పాటు చేసి శాఖల వారిగా అర్జీల పరిష్కారం పెండింగ్ ఫైల్స్, న్యాయస్థాన వివాదాలు, తదితర కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, డిఆర్వో వి. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, డీఆర్డీఏ పీడి కె. శ్రీనివాసరావు, డీఈవో వెంకట సుబ్బారావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమా మహేశ్వరరావు, ఐసీడీఎస్ పిడి జి. ఉమాదేవి, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## పవన్ కళ్యాణ్ నిర్ణయం ఆదర్శనీయం

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సత్కరించే వారు పూలబొకేలు తేవద్దని జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్బంగా అధినేత పవన్ కళ్యాణ్ పండ్లు, కూరగాయల బొకేలు వినియోగించి సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సన్మానాలు, సత్కారాలకు కూరగాయలు, పండ్ల బొకేలు వినియోగించి వాటిని వృద్ధుల ఆశ్రమాల్లో ఇవ్వాలని పవన్ కళ్యాణ్ సూచన ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసిందన్నారు. ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ ఆలోచనలను పాటించాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కోరారు.

# సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను

**బాధ్యతగా విధులు నిర్వర్తించండి. సమస్యకు పరిష్కారం చూపండి : జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోమని బాధ్యతతో విధులు నిర్వర్తించి ఉన్నతాధికారులు ప్రజలకు జవాబుదారులుగా వ్యవహరించినప్పుడే లక్ష్యాలు సాధించగలుగుతామని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం జిల్లా కలెక్టర్ డా.జి. సృజన పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విధులు నిర్వర్తించడంలోనూ ప్రజల సమస్యల పరిష్కారంలోను అలసత్వం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించబోనన్నారు. ఉద్యోగులకు అధికారులకు ప్రభుత్వం సెలవులు కేటాయించనప్పటికి వాటిని వినియోగించుకోవడంలో నిర్దిష్టమైన నిబంధనలు ఉంటాయన్నారు. ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా సెలవులు పెడితే వాటిని అనుమతించబోనన్నారు. విధి నిర్వహణ ఎంత బాధ్యతగా నిర్వర్తిస్తే అంతే పారదర్శకంగా ప్రజల సమస్యలను పరిష్కరించలన్న ఆలోచన ధోరణి ఉంటుందన్నారు. విధి నిర్వహణలో అధికారుల పనితీరు ప్రభావం కింది స్థాయి సిబ్బంది పై కూడా పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు తాను ప్రతి శాఖ పై ప్రత్యేక దృష్టి పెడతానని లక్ష్య సాధనలో జాప్యాన్ని గుర్తిస్తే చర్యలు తీసుకోవడానికి వెనుకాడన్నన్నారు. వార్తా పత్రికలలో వస్తున్న వ్యతిరేక వార్తలపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించి అదేరోజు వార్తకు సంబంధించిన వివరణ నివేదికను అందజేయడంతో పాటు ప్రచురించిన వార్త పత్రికలకు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలనుండి స్వీకరించిన అర్జీలకు నిర్దిష్ట గడువులోపు శాశ్వత పరిష్కారం చూపి ప్రజల మన్ననలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వివిధ శాఖలకు చెందిన 95 అర్జీలు స్వీకరించగా వీటిలో రెవిన్యూ -32, మునిసిపల్ కార్పొరేషన్ -14, పోలీస్ -10, అటవీ శాఖ -1, విద్య శాఖ -9, మత్స్య శాఖ -1, గురుకుల విద్యాలయాల సంస్థ -2, దేవాదాయ -1, డీఆర్డీఏ -8, ఉపాధికల్పన -3, వైద్యఆరోగ్య శాఖ -1, పంచాయితీరాజ్ -7, పౌర సరఫరాలు -2, బీసీ వెల్ఫేర్ -3, రోడ్డు భవనాలు -1 ఉన్నాయన్నారు. ప్రజల నుండి స్వయంగా 45 అర్జీలు, ఆన్లైన్ ద్వారా 50 అర్జీలు స్వీకరించడం జరిగింది.

ప్రజా సమస్సల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, డీఆర్వో వి. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయ, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ టిఇఎం రాజు, ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డా. జె. సుమన్, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, డియంహెచ్ఓ డా. ఎం. సుహాసిని, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి, డీఈవో వెంకట సుబ్బారావు, వ్యవసాయ అధికారిణి ఎస్. నాగమణేమ్మ, జిల్లా క్షయ వ్యాధి కంట్రోల్ అధికారిణి డా. ఉషారాణి, జిజి హెచ్ సూపరిండెంటెంట్ డా. వెంకటేశ్వరరావు, ఎల్డియం ప్రియాంక, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్సీ డి. వెంకటరమణ, సర్వ శిక్ష అభియాన్ ఉమామహేశ్వర రావు, డీఐపీఆర్వో యు. సురేంద్రనాధ్, వివిధ శాఖలను చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ కే ఎల్ రావు జయంతి వేడుకలు



**నందిగామ, జూలై 15, మేజర్ న్యూస్:**పద్మభూషణ్ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ పితామహుడు డాక్టర్ కే ఎల్ రావు జయంతి సందర్భంగా వారిని ఘనంగా స్మరించుకోవటం జరిగింది. స్థానిక గాంధీ సెంటర్లో గాయత్రీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు పోలవరపు సదాశివరావు బీజేపీ నాయకులు కేదార్నాథ్ శర్మ టీడీపీ నాయకులు నందిరాజు ప్రకాష్ సీనియర్ అడ్వకేట్ నరసింహారావు లక్ష్మణరావు తదితరులు వారికి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా మారటానికి ఎంతో కృషి చేసిన కేఎల్ రావు కి ప్రకృతి వర్షం రూపంలో జలాభిషేకం చేసిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ ఈశ్వరప్రగడ రంగారావు, వాచస్పతి ఆడిటర్ వీరభద్ర రావు, శలాక వెంకటేశ్వరరావు, వెలమకన్ని సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకి పరిష్కారం ఖచ్చితంగా ఇవ్వండి




**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన 19 ఫిర్యాదులు**

**ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ అధికారులు ఆదేశాలు**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం ఉదయం నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ 19 ఫిర్యాదులు అందుకున్నారు. ప్రజలు తమ సమస్యలు అధికారుల ముందుకు తెలియపరచగా ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్, అధికారులకు శాశ్వత పరిష్కారాన్ని అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. మూడు సర్కిల్లో జోనల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్లో ఉండగా ప్రజలు తమ తమ ఫిర్యాదులను ఇంచార్జ్ కమిషనర్కి తెలియపరచగా ఏ సర్కిల్ పరిధిలో ఉన్న ఆ సర్కిల్ సమస్యలు కమిషనర్ తో మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా ఆదేశాలు ఇచ్చారు. ఈవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో రెండు ఫిర్యాదులు ఎస్టాబ్లిష్మెంట్ కి సంబంధించినవి, మూడు ఫిర్యాదులు ఇంజనీరింగ్, ఐదు ప్రజారోగ్యం, ఆరు పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ, యు సి డి, జేడీ అమృత్ కి ఒక ఫిర్యాదు అందినవి. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్తో పాటు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ వన్ డాక్టర్ సురేష్ బాబు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి ఎస్ ఎస్ సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తితో సహా వీడియో కాన్ఫరెన్స్లో జోనర్ కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 18 నుండి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జూలై 18వ తేదీ నుండి ఆగస్టు 2 తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. ఇందులో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్య క్రమం డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్ర శేఖర రావు, బందరు ఆర్డిఓ ఎం.వాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారణి డాక్టర్ గీత భాయ్, జిల్లా లేప్రసి ఎయిడ్స్ & టిబి శాఖాధికారి డాక్టర్. అంబటి వెంకట రావు,, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గీతా భాయ్ మాట్లాడు తూ కృష్ణా జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా మొత్తము 1403 టీములు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వ్యాధి లక్ష ణాలు ఉన్నాయా లేవ అని పరిశీలిస్తారన్నారు. ఈ సర్వే పరిశీలించడానికి సూపర్వైజర్లుగా పీ.హెచ్.సి. సిబ్బందిని నియమించారన్నారు. జిల్లా లెప్రసి ఎయి డ్స్ & టిబి అధికారి డాక్టర్. వెంకట రావు మాట్లాడు తూ ఈ సర్వేలో అనుమానంగా ఉన్న వారిని గుర్తించి వైద్యాధికారులు పరిశీలించి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ మందులు వెంటనే అందజేస్తారన్నారు. కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బందికి టీములకు సర్వేలో ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ప్రాథమిక దశలోనే ఈ వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స ఇప్పించగలిగితే అంగవైకల్యం నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ లు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మగ శిశువు అపహరణ కేసును ఛేదించిన మచిలీపట్నం పోలీసులు





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్‌లో జన్మిం చిన 5 రోజుల మగ శిశువు అపహరణ కేసు ను మచిలీపట్నం పోలీసులు ఛేదించారు. ఈ నెల 13న అర్ధరాత్రి సమయంలో మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్‌లో జన్మించిన 5 రోజుల మగ శిశువు సొంత లాభం కోసం మహిళ కిడ్నాప్ చేసింది. కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చొరవతో తక్షణమే స్పందించి, సమాచారం అందిన గంటల వ్యవధి లోనే కిడ్నాప్ చేసిన మహిళ ను మచిలీపట్నం పోలీసులు పట్టుకున్నారు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆదేశముల మేరకు బందర్ డిఎస్‌పి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణ లో ప్రత్యేక బృందాలను నియమించి కేసును త్వరితగతిన ఛేదించారు.

ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన బందర్ డిఎస్‌పి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణ లో మచిలీపట్నం రూ రల్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరావు, బందర్ తాలూఖా పోలీసు స్టేషన్ ఎసై వీర ప్రసా ద్, మచిలీపట్నం పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ కె.వి.శ్రీనివాసరావు, ఎండి.ఆరిఫ్ బాష, కానిస్టేబు ల్స్ సిహెచ్ బాలాజి, డి.పూర్ణ కృష్ణ, తాలూఖా సిబ్బం ది ఎ.జయకృష్ణ, సిహెచ్ రేణుకా బాబులను నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలతో కృష్ణా జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యత**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, జులై 15, మేజర్ న్యూస్ :** వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. సోమవారం నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో "ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వండి భావితరాలకు నీరు అందించండి" అను నినాదంతో ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు నంది గామ పట్టణంలో ఇంకుడు గుంతలను ఉద్యమస్ఫూర్తితో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఇళ్లు, అపార్ట్ మెంట్స్, కార్యాలయాలు, పరిశ్రమ ఆవరణలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. లేని పక్షంలో తదనుగుణంగా శాఖపరమైన చర్య లుంటాయని సూచించారు. సొంత ఇల్లు ఉన్నప్పటికీ కేవలం కాలకృత్యాలు తీర్చుకోవడానికి, స్నానం చేయడం కోసం ఇతర ప్రాంతాల్లో అద్దెకి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇటువంటి పరిస్తుతులలో ఇంకుడు గుంత ఇంట్లో ఉండవలసిన అవసరం ఎంతో ఉందని, దీనికి అయ్యే ఖర్చు చాలా తక్కువని, నో వాటర్ నో ఫ్యూచర్ వాటర్ లేకుండా మనిషి గంట కూడా గడపలేడని, మన కోసం మన పిల్లల కోసం వాటర్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఎన్టీఆర్ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ అన్నారు. అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముద్రిం చిన పదివేల కరపత్రాలను అందరికీ అందజేసారు. ప్రతి ఇంటికీ వీటిని సిబ్బందితో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హేమామాలినీ, ఎఈ శ్రీనివాస్, కాకతీయ అపోలో సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ఆసరా ఫౌండేషన్ అధినేత వాసిరెడ్డి వంశీ, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్ విడుదల

విజయవాడ , మేజర్ న్యూస్ : : భారతదేశపు రెండవ పురాతన అసెట్ మేనేజర్ కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, మార్కెట్లు బాగా పనిచేసినప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడానికి, ప్రతికూల పరిస్థితులలో నష్టాలను తగ్గించడానికి ఉద్దేశించిన ఓపెన్-ఎండెడ్ డైనమిక్ అసెట్ అలోకేషన్ ఫండ్ అయిన కెనరా రోబెకో బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ ఎన్ఎఫ్ఓ ఈ నెల 12న తెరవబడి, 26వ తేదీన మూసివేయబడుతుంది. ఈక్విటీల్లో 65 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫండ్ యొక్క స్థూల కేటాయింపు ఉంటుంది.

## ఇనాం భూముల సమస్యను పరిష్కరించండి



**నందిగామ, జులై 15, మేజర్ న్యూస్:** ఇనాం భూముల సమస్యలను పరిష్కరిం చండి రాటకొండ రామకోటేశ్వరరావు (ప్రెస్) ఇనాం భూముల రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాష్ట్రంలో 25వేల ఎక రాల్లో సుమారు 5 లక్షల మంది ఇనాం భూముల రైతులు ఉన్నారని వారి సమస్యలు పరిష్కరించాలని సోమవారం క్యాంప్ ఆఫీసులో కొలుసు పార్థసారథి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రిని కలిశారు.గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఆర్డినెన్స్ మళ్లీ తీసు కువచ్చి అసెంబ్లీలో తీర్మానం చేయించి రైతు కష్టాలను తొలగించాలని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రాష్ట్ర రైతుల సమస్యను కూటమి ప్రభుత్వం పరిష్కరించే దిశగా సహకరిం చాలని రామకోటేశ్వరరావు మంత్రి ని కోరారు. మంత్రి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారు లు విన్నవించిన సమస్యలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని, నిర్ణీత సమయానికి పరిష్కారం చూపాలన్నారు. నిర్లక్ష్యంతో అర్జీలను పెండింగ్లో ఉంచరాదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, డ్వామా పిడి జీవీ సూర్యనారాయణ, డిపిఓ/డి ఆర్డిఎ పిడి నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఐసి జిఎం వెంకటరావు, జిల్లా ఉద్యాన అధికారిణి జే. జ్యోతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తాన, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఎస్ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడంలో ఎల్లవేళలా ముందుంటాం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో గాని, అనారోగ్య సమస్యలతో గాని ఇబ్బంది పడకూడదని వారి యొక్క సమస్యలను ధైర్యంగా చెప్పుకుని పరిష్కారం పొందగలరని జిల్లా యస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందితో నేరుగా ముఖాముఖి సంభాషించి, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటికి వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజల సమస్యల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సకాలంలో పరిష్కరించాలి





## జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**గన్నవరం, జూలై 15, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం గన్నవరం మండలం చిన్న అవుటుపల్లి గ్రామంలోని ఎస్ ఎం కళ్యాణ మండపం లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి గన్నవరం నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీలను నమోదు చేసేందుకు మండలాల వారీగా ప్రత్యేకంగా 18 కౌంటర్లను ఏర్పాటు చేశారు. అర్జీలు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు, ఉంగటూరు మండలాల్లోని ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని వస్తుంటారని వారి పట్ల తగినంత శ్రద్ధ చూపి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. అర్జీలలో ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, భూ సమస్యలు ఉంటున్నాయన్నారు. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించేందు కోసం జిల్లా కలెక్టర్‌తో కలిసి మీ కోసం కార్యక్రమం నిర్వహించామని, అనూహ్యంగా చాలామంది ప్రజలు తమ సమస్యలు తెలుపుకోవడానికి రావడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ వారి యూనిట్ను నెలకొల్పుటకు సంసిద్ధత వ్యక్తం చేశారని వచ్చే నెలలో మంత్రి లోకేష్ తో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే జీడిమెట్ల నుండి 30 మంది పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారు కూడా మల్లవల్లిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. విమానాశ్రయానికి ఎదురుగా మల్టీ నేషనల్ కంపెనీలు రప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి: బాపులపాడు మండలం మడిచర్ల గ్రామ కాపురస్తులు పుట్టా సురేష్ మాట్లాడుతూ మడిచర్ల పోడు భూములకు పట్టా మంజూరు చేయాలని, తమ గ్రామంలో సుమారు 180 కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు చెందిన నిరుపేద వర్గాలకు 70 సంవత్సరాలకు పైబడి మూడు తరాలుగా రీ సర్వే నంబరు 344 నుండి 397 నంబర్లలో సుమారు 726.50 ఎకరాల భూమిలో మామిడి పామాయిల్ తదితర పంటలు సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రభుత్వం జీవో సెటిల్మెంట్ ఆర్డర్ ఇచ్చిందని, ఇప్పటివరకు భూమిని ప్రభుత్వం సెక్షన్ 22 (ఏ) కింద నమోదు చేసి ఉన్నారని, మరలా రికార్డులను పరిశీలించి సెక్షన్ 22–ఏ నుండి తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీ అందజేశారు. గన్నవరం మండలం దావాజీగూడెంకు చెందిన తిరివీధి నాగలక్ష్మి తాను గత సంవత్సరం ఇళ్ల స్థలానికి దరఖాస్తు చేసుకున్నానని డాక్యుమెంట్లు గ్రామ సచివాలయంలో ఇచ్చానని అర్హత ఉన్న ఇంటి స్థలం మంజూరు చేయలేదని తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఉంగుటూరు మండలం నాగవరపాడు గ్రామానికి చెందిన కొడాలి అరుణకుమారి మాట్లాడుతూ వెల్దిపాడు గ్రామ బస్టాండ్, తన పొలం సర్వే నంబర్ 91 దగ్గర ఆర్టీసీ బస్సు షెల్టరు, దాని పార్కింగ్ స్థలము ను కొందరు ఆక్రమించుకొని మద్యం వ్యాపారం చేస్తున్నారని దాన్ని నిరోధించాలని ఫిర్యాదు చేస్తూ అర్జీ అందజేశారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన రాయి మల్లికార్జున మాట్లాడుతూ తనకు వీరవల్లి హైవే పక్కన ఇంటి స్థలము ఉందని, హైవే కోసం 35 మీటర్ల తీసుకుంటున్నామని జీవో ఇచ్చారని, 27 మీటర్ల వరకే తీసుకున్నారని, రహదారి డ్రైనేజీ పూర్తయిందని తన ఇల్లు పడతోశారని ఇల్లు కట్టుకోవడానికి పొసిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గన్నవరం మండలం తెంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎన్.సారంగపాణి మరికొందరు గ్రామస్తులు మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట 16 ఆవాస గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తామని చెప్పి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామపంచాయతీ నుంచి రెండు చెరువులను, సుమారు 18 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారని, గత 5 సంవత్సరాలుగా పైలట్ ప్రాజెక్టును నీటితో నింపకుండా మూసివేసారని, ఆ స్థలాన్ని గ్రామపంచాయతీకి తిరిగి అప్పగించాలని కేవలం ఒక బోరును మాత్రం ప్రాజెక్టులో వేసి రోజుకోసారి నీరందిస్తున్నారని, పట్టిసీమ ద్వారా నీరు అందించాలని వారు కోరుతూ అర్జీ అందజేశారు. అంతే కాకుండా రాత్రులు 10 నుంచి 15 సార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వర్షం కురిస్తే చాలు అనేకసార్లు ట్రిప్ అవుతుందని, ఒక్కోసారి లో వోల్టేజి, మరొకసారి హై వోల్టేజి వస్తున్నదని ఈ సమస్యను పరిష్కరించాలని అందులో కోరారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు మూల్పూరి బాలకృష్ణ, దాసరి బాలవర్ధన్ రావు, గుడివాడ ఆర్ డి ఓ పి. పద్మావతి, డి.ఎస్.పి జయసూర్య, ఐ సి డి ఎస్ సి డి పి వెంకటలక్ష్మి, సర్పంచి బడుగు బాలమ్మ, తాసిల్దార్లు పవన్ కుమార్, సుబ్బారావు, ఎంపీడీవో సత్య కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అల్ట్రాటెక్ మృతుల సంతాప సభ







## కార్మికుల ప్రాణాలను బలి తీసుకున్న అల్ట్రాటెక్ సిమెంట్ యజమాన్యంపై హత్య నేరం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

### సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్

**జగ్గయ్యపేట జూలై 15 మేజర్ న్యూస్ :** అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో పేలుడు సంభవించి నలుగురు మృతిచెందగా మరో 12 మంది గాయపడటానికి కారణమైన అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్ సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బూదవాడ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో మృతి చెందిన కార్మికులు ఆవుల వెంకటేష్, బాణావత్ స్వామి నాయక్, పరిటాల అర్జున్ రావులకు సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణావత్ స్వామి నాయక్ చిత్రపటానికి మూడవత్ కృష్ణ, ఆవుల వెంకటేష్ చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్, ఐద్వా నాయకులు ఎస్ నాగమణి, పరిటాల అర్జున్ రావు చిత్రపటానికి పరిటాల వెంకటేశ్వర్లు, ఎన్సిహెచ్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. సంతాప సభకు ముందు ముగ్గురు కార్మికులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ బీసీ కాలనీ ఎస్సీ కాలనీలలో అనంతరం ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యం, భద్రత వైపల్యమే ఈ సమాధానికి ప్రధాన కారణం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీలలో తనిఖీలు చేయటం నిలిపివేసేయని దానివల్ల యాజమాన్యాలకు అడ్డు, అదుపు లేకుండా కార్మికులను బానిసలుగా పనిచేయుస్తున్నాయని అన్నారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, వారు పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, పర్మనెంట్ కాంటాక్ట్ కార్మికులకు సిమెంట్ బోర్డు నిర్ణయం మేరకు 41016/ వేతనం చెల్లించాలని, చట్టప్రకారం ఫ్యాక్టరీలో ప్రతి ఆరు నెలలకు సేఫ్టీ ఆడిట్ చేయించాలని, గతంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, జగ్గయ్యపేటలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బర్న్ వార్డుతో సహా నిర్మించాలని, గ్రామాల్లోని యువకులకు, మహిళలకు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు ఉపాధి కల్పించాలని, గ్రామాలలో రోడ్లు నిర్మించి, శుద్ధిచేసిన తాగునీరు ఇంటింటికి కులాయి ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని, విద్య, వైద్యం ఉచితంగా కల్పించే బాధ్యతను ఫ్యాక్టరీ యాజమాన్యం తీసుకోవాలని, రాత్రి సమయంలో ఫ్యాక్టరీ వ్యర్ధాలను గ్రామాలపై వదలటాన్ని నిలుపుదల చేయాలని, ఒకవేళ వదిలితే ఆయా కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఫ్యాక్టరీ తరలించాలని, సిఎస్ఆర్ నిధులను గ్రామానికి వెచ్చించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల, ఐద్వా నాయకులు బూచమ్మ, కోటేశ్వరీ, సిఐటియు నాయకులు షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, బాలు, ప్రజాసంఘాల నాయకులు సోమేశ్వరరావు, మహేష్, వెంకటేశ్వరరావు, కాటారపు గోపాల్, సుధాకర్, కోటా రవికుమార్, షేక్ మీరాసాహెబ్, గోపి నాయక్, కె సుబ్బారావు, వి వి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# బైపాస్ రహదారికి మోక్షం కల్పించండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నుంచి నాగాయలంక వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బైపాస్ రహదారికి ఇప్పటికైనా మోక్షం కల్పించాలని వాహన దారులు కోరుతున్నారు.అవనిగడ్డ ప్రధాన రహదారిపై రద్దీని తగ్గించేందుకు గతంలో అవనిగడ్డ బస్టాండ్ దగ్గర నుండి వంటకాలువ గట్టుపై నిర్మాణం చేపట్టిన రహదారి బందులాయి చెరువు వంతెన వద్ద ఒక గృహం అడ్డుగా ఉండటంతో బైపాస్ రహదారి నిర్మాణం అక్కడ వరకు వచ్చి ఆగిపోయింది. అయినప్పటికీ ద్విచక్ర వాహనదారులు దగ్గర దారి కావడంతో బైపాస్ దారి నుండి నాగాయలంక వైపు ప్రయాణం సాగిస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో బైపాస్ రహదారి వాహనదారులకు నరకం చూపిస్తుంది. అవనిగడ్డ ప్రధాన రహదారిలో వెళ్ళకుండా నాగాయలంక వైపు వెళ్లేందుకు ఇది దగ్గర మార్గం. ఈ మార్గంలో వెళితే రెండు కి.లో మీటర్లు కలసి వస్తుంది. రాజశేఖరపురం, లంకమ్మ మాన్యం కాలనీలకు వెళ్ళేందుకు ఇదే దగ్గరి రహదారి. ఈ రహదారి పూర్తిగా గోతుల మయం కాగా, గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అగాధాలను తలపిస్తుంది. లంకమ్మ మాన్యం, రాజశేఖరపురం కాలనీలకు వెళ్ళేందుకు ఈ రహదారి దగ్గర మార్గం. నాగాయలంక వైపు వెళ్ళే చాలా మంది ద్విచక్ర వాహనదారులు దగ్గర మార్గం కావడంతో ఈ రహదారిపైనే వెళుతుంటారు. ఈ రోడ్డు పెద్ద పెద్ద గోతులు పడి వర్షం నీరు చేరడంతో ఈ గ్రామాలతో పాటు లంకమ్మ మాన్యం, రాజశేఖరపురం కాలనీలకు వెళ్ళే వాహనదారులు కాలనీ వాసులు రెండు కిలోమీటర్లు తిరిగి వెళ్ళాల్సి వస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి మోక్షం కలిగించి తమ కష్టాలు తొలగించాలని కోరుతున్నారు.

## విశ్వభారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు కేటీ.శేఖర్ జయంతి వేడుకలు




**జగ్గయ్యపేట జూలై 15 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వేలాది మందికీ విద్యను, వందలాది మందికి ఉపాధిని, వారి జీవన మనుగడకి, ఎంతో మందికి ఉచిత విద్యను అందించిన జగ్గయ్యపేట విశ్వభారతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు కీ.శే కొమరగిరి తిరు మల శేఖర్ 58 వ జయంతి అంగరంగ వైభ వంగా జరపడం విశేషమంటున్నారు స్థాని కులు. వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో 1966, జులై 15 న (కొమ రగిరి శేషగిరిరావు – వరలక్ష్మి ఆదర్శ దంపతులకు) జన్మించి.. విద్యా ప్రస్థానం మక్కపేటలో ప్రారంభమై, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, వికారాబాద్ లో ఉన్నత విద్యాభ్యాసం చేసి.. కొంతకాలం కోదాడ, సూర్యాపేట లోని అధ్యాప కుడిగా పనిచేసి అనంతరం జగ్గయ్యపేట లో 1993 విశ్వభారతి విద్యా సంస్థలు నెలకొల్పి.. నేడు నియోజకవర్గం లో వేలాది మందికీ ఇంటర్, డిగ్రీ విద్యను, వందలాది మందికి ఉపాధిని, వారి జీవన మనుగడకి, ఎంతో మందికి ఉచిత విద్యను అందించిన ఘనత వారికే సాధ్యం. నేడు వారు భౌతికంగా మన మధ్య లేకపోయిన నాడు 1993 లో నెలకొల్పిన విశ్వభారతి విద్యా సంస్థలు నేడు ఎంతో మంది విద్యార్థులకు, అధ్యాపకులకు అండగా, జీవనోపాధికి నిరంతరం నాంది పలుకుతూనే ఉంది. సమాజము మనకు ఏమి ఇచ్చినది కాదు.ఈ సమాజానకి మనమే ఇవ్వాలి అనే పదానకి నిదర్శనమే కొమరగిరి తిరుమల శేఖరుడు తన, మన బేధము లేకుండా విద్యతో పాటు సమాజ సేవా చేసిన శేఖర్ అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల దృష్టిలో దేవుడే.

# డ్రైవింగ్ పట్ల నైపుణ్యత కలిగి ఉండాలి

### రోడ్డు భద్రత- మన బాధ్యత రోడ్డు భద్రతపై అవగాహనతో వాహనాలు నడపాలి

### రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు






**కంచికచర్ల, 15 జులై మేజర్ న్యూస్ :** డ్రైవింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని అప్పుడే సమర్ధవంతమైన డ్రైవింగ్ చెయ్యగలరని రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు అన్నారు.కంచికచర్ల హైవే రోడ్డులో గల శ్రీ అన్నపూర్ణ హెవీ మోటర్ డ్రైవింగ్ స్కూల్‌లో సోమవారంనాడు హెవీ వాహనాలపై శిక్షణలు పొందుతున్న విద్యార్థులతో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు హాజరయ్యారు. రాజుబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనేక కార్యక్ర మాలు చేపడుతున్నాయని, అయినప్పటికీ రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించలేక పోతున్నామని ఆయన అన్నారు. వాహనాల డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహన లేకపోవడం నిర్లక్ష్యం వహించడం వంటివి ప్రమాదాలకు కారణాలని ఆయన అన్నారు.డ్రైవింగ్ పట్ల నైపుణ్యాన్ని పెంచడమే కాకుండా రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించే విధంగా డ్రైవింగ్ స్కూల్ లలో శిక్షణలు ఇవ్వడం డ్రైవర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. శ్రీ అన్నపూర్ణ హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ వ్యవస్థాపకులు బి. నారాయణరావు మాట్లాడుతూ 2022లో హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ను ప్రారంభించడం జరిగిందని 50 జట్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. సుమారు 800 మందికిపైగా హైవీ డ్రైవర్లగా శిక్షణను పొందారని, లైట్ మోటర్ వాహనాలకు సంబంధించి 1300 మంది పైగా శిక్షణ పొందారని ఆయన అన్నారు. శిక్షణ పొందినటువంటి డ్రైవర్లు ప్రభుత్వ సంస్థలలో డ్రైవర్లుగా పనిచేస్తున్నారని ఆయన వివరించారు. డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ డ్రైవింగ్ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ రామారావు, డ్రైవింగ్ శిక్షకుడు ఎ ప్రేమ్ చంద్, శిక్షణ పొందుతున్న డ్రైవర్లు, డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దని అమ్మకి ఆషాడ మాస సారె



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చమ్మనగిరిపేట గాంధీ బొమ్మ శివాలయంలో కాశీ విశ్వేశ్వర మహిషాసుర మర్దని అమ్మవారికి మహిళలు ఆషాడ మాస సారె సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఆషాడ సారె తీసు కొని ఊరేగింపుగా వచ్చారు. మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా ఆలయానికి విచ్చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి శాఖం బరి అలంకరణ చేశారు. 108 రకాల ప్రసాదాలు అమ్మవారికి సమర్పిం చారు. ఈ సందర్భంగా లలితా పారాయణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన అర్చకులు చేబ్రోలు బాబి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## భక్తులు సమర్పించిన చీరలు, ధోవతీలు బహిరంగ వేలంపాట



**జగ్గయ్యపేట జూలై 15 మేజర్ న్యూస్ :** మండలంలో, వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో భక్తులు శ్రీ స్వామి వారికి సమర్పించిన దోవతీలు, అమ్మవార్లకు సమర్పిం చిన చీరలు ది.17-07-2024 బుధవారం తొలి ఏకాదశి రోజు ఉదయం గం.9.00ల నుండి దేవాలయ ప్రాంగణములో అమ్ముటకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరా దత్తు ఆధ్వర్యములో, కార్యనిర్వహణాధికారిణి, దేవదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలము పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల భక్తులు పాటలో పాల్గొని స్వామి వారి, అమ్మవార్ల వస్త్రములను పాడుకోవచ్చునని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, జూలై 15, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం 11కె.వి పురుషోత్తపట్నం ఫీడర్ పరిధిలో ఈ రోజు ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపు గూడెం, ముదిరాజ్ పాలెం, కట్టుబడి పాలెం, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

# ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

### బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ, జులై 15, మేజర్ న్యూస్:** పరిటాల క్వారీలో ఘోర ప్రమాదం సంభవించి ముగ్గురు దుర్మరణం చెందారు. క్వారీ పైనుంచి లూజు బోల్డర్స్ పెద్ద మొత్తంలో జారి డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికులపై పడటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీనిపై స్పందించిన నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో దుర్మరణం చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగ, క్వారీ పైనుంచి లూజు బోల్డర్స్ పెద్ద మొత్తంలో జారి డ్రిల్లింగ్ వేస్తున్న కార్మికులపై పడ్డాయి. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారన్న సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు, రెవెన్యూ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో మరో కార్మికుడు అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయట పడ్డాడు. రాళ్ల కింద చిక్కుకున్న డోలీని సహాయ సిబ్బంది ప్రాణాలతో కాపాడింది. మృతులను ఏపీ వాసి దుర్గారాజ్, ఒడిశాకు చెందిన బీబీనాయక్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రామ్‌దేవ్ భగేల్గా గుర్తించారు. ఒక మృతదేహం వెలికితీశారు. మరో రెండు మృతదేహాల కోసం కొండ శకలాలను తొలగించేందుకు వర్షంలోనూ పోలీసు, రెవెన్యూ అధికారులు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో మరో కార్మికుడు అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. రాళ్ల కింద చిక్కుకున్న డోలీని సహాయ సిబ్బంది ప్రాణాలతో కాపాడింది. మృతులను ఏపీ వాసి దుర్గారాజ్, ఒడిశాకు చెందిన బీబీనాయక్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రామ్‌దేవ్ భగేల్గా గుర్తించారు. ఒక మృతదేహం వెలికితీశారు. మరో రెండు మృతదేహాల కోసం కొండ శకలాలను తొలగించేందుకు వర్షంలోనూ పోలీసు, రెవెన్యూ అధికారులు సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

## పట్టణ శిష్టకరణం అధ్యక్షునిగా వీణం శ్రీనివాస్



పెడన, మేజర్ న్యూస్ : పట్టణ శిష్టకరణం సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షులుగా శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆ కుల సాధికార సమితి కన్వీనర్ అక్కు మహంతి రాజా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ది సాయంత్రం 4 గం..లకు శివాలయం వీధి రెండవ వార్డు యందు ప్రత్యేక ఆహ్వానితులు, ఎన్నికల పరిశీలకులుగా ,ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశం తమ కుల బంధువులు వీణం బుజ్జి,ఏలూరు లక్ష్మణరావు మరియు ఇతర బంధువులు పూర్తి మద్దతు తెలపటముతో ప్రత్యక్ష ఎన్నిక ఏకగ్రీవం అయిందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి గా ఏలూరి శ్రీనివాసరావు, కోశాధికారి వీణం ప్రసాదరావు, ఉపాధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు, సలహాదారులు ఇతర కార్యవర్గ సభ్యులను కుల భంధువులచే ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదం తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణం బంధువులు స్నేహితులు మిత్రులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 12.07.2024న జీవో యం.యస్ నెం. 82 ను జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ తెలిపింది. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ.2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు పొందవచ్చు. వర్కింగ్ జర్న లిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవు. అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొం దవచ్చు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియో గించుకోవచ్చు. www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు రూ .1250 లు చెల్లించి 31.03.2025 వరకు లబ్ధి పొందవచ్చు.

Head of Account: 8342-00-120-01-03-001-001

DDO Code: 2703-0802-003

**ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు జత చేయవలసిన కాపీలు:**

1.ఒరిజనల్ చలానా 2.అక్రిడిటేషన్ జిరాక్సు 3. హెల్త్ స్కీమ్ దరఖాస్తు 4. కుటుంబ సభ్యుల ఫోటోలు, ఆధార్ కార్డుల కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, కార్యాలయంలో పనివేళల్లో అందజేయాల్లి. అక్రిడిటే షన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి

# పనిచేసే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు



**విజయవాడ మేజర్ న్యూస్ :** నిబంధనలు సరళతరం చేసి పనిచేసే పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఎ.పి.యు.డబ్ల్యు.జే. నాయకులకు హామీ ఇచ్చారు. సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకునిగా బాధ్యతలు చేపట్టిన హిమాన్షు శుక్లా ను ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర నాయకత్వ బృందం సోమవారం కలిసి అభినందనలు తెలిపింది. యూనియన్ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం, శాలువా ఇచ్చి సత్కరించారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలపై పదిహేను అంశాల వినతిపత్రాన్ని యూనియన్ నాయకత్వ బృందం ఆయనకు అందచేసింది. వినతిపత్రంలోని అన్ని అంశాల గురించి హిమాన్షు శుక్లా యూనియన్ నాయకులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన అక్రెడిటేషన్ జీవోను రద్దు చేయాలని, నిబంధనలు సరళతరం చేసి పనిచేసే జర్నలిస్టులు అందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలని యూనియన్ నాయకులు కోరారు. అందుకు హిమాన్షు శుక్లా సానుకూలంగా స్పందించారు. పాత జీవోలో ఉన్న నిబంధనలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ ఇవ్వడానికి వీలుగా నిబంధనలలో మార్పులు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 2019 మార్చ్ నాటికి హెల్త్ కార్డులున్న జర్నలిస్టులందరికీ గత వారం పునరుద్ధరించిన వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంలో అవకాశం కల్పించి వారందరికీ మళ్ళీ హెల్త్ కార్డులు జారీ చేయాలని యూనియన్ కోరింది. ఈ విషయాన్ని అధ్యయనం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. హెల్త్ కార్డుల వినియోగం సందర్భంగా నెట్ వర్క్ ఆస్పత్రులలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ఒక త్రైపాక్షిక కమిటీ ఏర్పాటు చేయాలన్న యూనియన్ సూచనకు కూడా ఆయన సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు ప్రమాద బీమాను పునరుద్ధరించాలని యూనియన్ నాయకులు కోరారు. అందుకు హిమాన్షు శుక్లా సానుకూలంగా స్పందించారు. పాత్రికేయుల సమస్యలపై పూర్తిగా అధ్యయనం చేసి పరిష్కారాలపై దృష్టి సారిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సుమారు అరగంట సేపు వివిధ అంశాలపై వివరమైన చర్చ జరిగింది. హిమాన్షు శుక్లాను కలిసిన వారిలో ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు , ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్, ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, విజయవాడ అర్బన్ శాఖ కార్యదర్శి దారం వేంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

**జనసేన నేత తో భేటీ:** ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన నేత, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్‌ను ఎ.పి.యు. డబ్ల్యు జే. రాష్ట్ర నాయకత్వ బృందం సోమవారం సాయంత్రం జనసేన రాష్ట్ర కార్యాలయంలో కలిసింది. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ యూనియన్ నాయకులు ఒక వినతి పత్రాన్ని హరిప్రసాద్‌కు అందచేసారు. సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. దానికి ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్ స్పందిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో యూనియన్ నాయకుల భేటీ త్వరలో ఏర్పాటు చేస్తానని, సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు.




## దివ్యాంగులకు, వృద్దులకు సేవలు చెయ్యడమే జీవితానికి పరమావధి

**గన్నవరం, జూలై 15, మేజర్ న్యూస్ :** సమాజంలో దివ్యాంగులకు, వృద్దులకు, వితంతువులకు, అనాధులకు, పేదలకు సేవలు చెయ్యడమే జీవితానికి పరమావధని మార్కెటింగ్ మేనేజర్ బేతపూడి అభిలేష్ అన్నారు. సోమవారం విశ్రాంత మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి స్వర్గీయ బేతపూడి బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి వార్షికోత్సవం సందర్భంగా గన్నవరం మండలం దావాజిగూడెంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వర్గీయ బేతపూడి బాబు రాజేంద్ర ప్రసాద్ కుమారుడు మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్, కుమార్తె సాఫ్టవేర్ భాను ప్రియ దర్శిని మాట్లాడుతూ మా నాన్న వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకంగా స్పందన మానసిక వికాస కేంద్రంలో చెయ్యడం ఎంతో సంతోషంగా ఉందని, పదిమందికి సహాయం చెయ్యడమే జీవితానికి సార్థకత అని మా నాన్న ఎప్పుడూ చెప్పేవారని అదే స్ఫూర్తితో సేవాకార్యక్రమాలు చెయ్యడం జరుగుతుందని అభిలాష్, భానుప్రియ దర్శిని తెలిపారు. గన్నవరం ప్రాంతంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు వంటి సేవలు చెయ్యడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ రజిత వెంకట్ ను వారు ప్రసంశించారు. అభిలాష్, భానుప్రియ దర్శిని కి స్పందన ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కోలవెన్ను నాని, రాజేష్, సిరాజ్, చిన్నారి బాబి స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**కంచికచర్ల జూలై 15 మేజర్ న్యూస్ :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన జరగనున్నట్లు ఎండిఓ దీప్తి తెలిపారు ఈ సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండల శాఖకు సంబంధించిన అందరూ అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరవుతారు అన్నారు

## 18న మునేటి కాలువకు నీరు విడుదల

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**వత్సవాయి జూలై 15మేజర్ న్యూస్ :** మండలంలో పొలంపల్లి గ్రామం నందు మున్నేరు డ్యామ్ వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుచున్న పనులను పరిశీలించిన జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్. శాసన సభ్యులుగా గెలిచిన వెంటనే రైతుల నుండి మునేరు డ్యామ్ సమస్య ఎమ్మెల్యే దృష్టికి రావడం తో ఆయన ఆ సమస్య పై అధ్యయనం చేసివెంటనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఇరిగేషన్ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ కలిసి వివరించిన విషయం విధితమే. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే దృష్టి సారించారు. మునేటి పై ఉన్న డ్యామ్ సమస్యలను తెలంగాణ రైతులతో కూడా చర్చించి అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడి ఒప్పందం కుదుర్చుకొని అదే పనిగా డ్యామ్ మరమ్మత్తులు ప్రారంభించడం జరిగింది. మున్నేరు ఆయకట్టు వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లో వేలాది ఎకరాల భూమి ఉన్నది. ఈ ఆయకట్టు లో సాగు చేసుకునేందుకు రైతులు కాలం ఆశించి ఆలోచనలో ఉన్న తరుణంలో ఎమ్మెల్యే తాతయ్య చర్యల పై రైతన్నలు హర్షం వ్యక్తం చేసారు. ఈ ఏడాది రైతన్నలకు నీటి సమస్యలు రాకుండా అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది. ఈ నెల 18న రైతులకు నీటిని వదలాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా డ్యామ్ వద్ద జరుగుతున్న పనులను తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ పరిశీలించారు.